ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

మంగళవారం 9-06-2026 పేజీలు : 16

## భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల జూన్ 8 (విజన్ ఆంధ్ర బ్యూరో) జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.

జవహర్ నెట్టెంపాడు, నల్ల సోమనాద్రి గట్టు ఎత్తిపోతల పథకాలతో పాటు మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణపై జిల్లా కలెక్టర్ సోమవారం సంబంధిత అధికారులతో కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా మండలాల వారీగా సంబంధిత గ్రామాల పరిధిలో రైతుల నుంచి చేయాల్సిన భూసేకరణ గురించి కలెక్టర్ క్షుణ్ణంగా మాట్లాడారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో భూసేకరణ విషయంలో జోగులాంబ గద్వాల జిల్లా వెనుకబడిందని ఇటీవల జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు. ఆయా మండలాల రెవిన్యూ అధికారులు సర్వే, ఇరిగేషన్ అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక టీమ్ లుగా ఏర్పడి భూసేకరణ చేపట్టాలన్నారు. భూ సేకరణ అవార్డు పాస్ చేసి పంపిన వెంటనే ప్రభుత్వం రైతులకు నిబంధనల ప్రకారం పరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, సర్వే ఏడి నూకరాజు, ఇరిగేషన్ ఈఈలు సంజీవ్ ప్రసాద్, శ్రీనివాసులు, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, వివిధ మండలాల తహసిల్దార్లు, నీటి పారుదల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో నిందితుడికి

# 20 ఏళ్ల కఠిన కారాగారం

## బాధితురాలికి రూ. 5 లక్షల పరిహారం

- నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోక్సో కేసులో కోర్టు తీర్పు
- నిందితుడు పస్సుల నందు దోషిగా నిర్ధారణ - 20 ఏళ్ల జైలు, 20 వేల రూపాయల జరిమానా
- బాధితురాలికి 5 లక్షల రూపాయల బాధిత పరిహారం చెల్లించాలని ఆదేశం
- కేసు దర్యాప్తు, విచారణలో కీలక పాత్ర పోషించిన బృందాన్ని ఎస్పీ అభినందన




15 పేజీలో...

## హత్య కేసును ఛేదించిన మక్తల్ పోలీసులు

### - ముగ్గురు నిందితుల అరెస్ట్: నారాయణపేట డీఎస్పీ నల్లపు లింగయ్య



12 పేజీలో...

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలి

16 పేజీలో...

## బోడుప్పల్‌లో యువకుడిపై బ్లేడ్ దాడి..

### - న్యాయం చేయాలని బాధిత కుటుంబం డిమాండ్

16 పేజీలో...

## పాస్‌పోర్ట్ పేరుతో మోసం...

### అదుపులో నలుగురు బ్రోకర్లు



మోసాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

సీపీ సుమతి

18 పేజీలో...

## నిజాంపేట్‌లో రూ.500 కోట్ల ప్రభుత్వ భూములపై కన్ను

- 14 ఎకరాల లావణి పట్టా భూములపై అక్రమాల ఆరోపణలు
- ఆక్రమణలు, ప్లాటింగ్, నిర్మాణాలను అడ్డుకోవాలని కలెక్టర్‌కు వినతి
- భవిష్యత్ ప్రజా అవసరాల కోసం భూములను కాపాడాలని డిమాండ్



6 పేజీలో...

# నీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ నర్సింగ రామకృష్ణ




లింగాల గణపురం జూన్ 8(విజన్ ఆంధ్ర ) లింగాలంపూర్ మండలం నెల్లుట్ల గ్రామంలో నేషనల్ హైవే రోడ్డుపై గ్రామపంచాయతీ వాటర్ సప్లై పైప్లైన్ లీకేజ్ ద్వారా రోడ్డు పై నీరు వృధాగా పోచున్న కారణంగా మరమ్మతులు చేయిస్తున్న సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్ రాజ్, ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, చీఃఎ హైవే సూపర్వైజర్, నాయకులు కుర్రేముల రమేష్ గౌడ్,గ్రామ పంచాయతీ కారాబర్ చెరుకు అజయ్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నాణ్యమైన విత్తనాలే రైతులకు అందించాలి

- తహసిల్దార్ నారాయణ, వ్యవసాయ అధికారి నాగం కృష్ణ,
- రైతుల విషయంలో రాజీలేదు
- అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవు
- టాస్క్ఫోర్స్ తనిఖీలకు సిద్ధంగా ఉండాలని డీలర్లకు సూచన

పెద్ద శంకరంపేట్: జూన్ 8 :విజన్ ఆంధ్ర: ఖరీఫ్ సీజన్ను దృష్టిలో ఉంచుకుని శంకరంపేట్ మండల రైతు వేదికలో ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.మండల తహసీల్దార్ నారాయణ, మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో డీలర్లకు పలు కీలక సూచనలు చేశారు. రైతులకు నాణ్యమైన, ప్యాకింగ్ మరియు లేబులింగ్ ఉన్న, గడువు ముగియని విత్తనాలను మాత్రమే విక్రయించాలని సూచించారు. విత్తనాలతో పాటు తప్పనిసరిగా బిల్లు అందించాలని స్పష్టం చేశారు. ఎరువుల విక్రయాలు పీఓఎస్ యంత్రాల ద్వారానే నిర్వహించాలని, స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే అమ్మకాలను నిలిపివేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.దుకాణాల వద్ద స్టాక్ బోర్డులో ఎరువులు, విత్తనాల నిల్వలు, ధరల వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలని తెలిపారు. టాస్క్ఫోర్స్ బృందాలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అమ్మకాలు, నిల్వలను పరిశీలిస్తారూ డీలర్లకు వివరించారు.ఈ సమావేశంలో ఆర్ఐ నాగరాజు, ఏఈవో వినీత్, మండలంలోని ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల డీలర్లు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

చేవెళ్ల, జూన్ 08 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న చౌకధర దుకాణాల (రేషన్ షాపుల) డీలర్ల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మొత్తం 15 దుకాణాలకు నియామకాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అర్హతలు కలిగిన అభ్యర్థులు అవసరమైన ధ్రువపత్రాలతో నిర్ణీత దరఖాస్తును సమర్పించాలని సూచించారు. దరఖాస్తులు ఈ నెల 12వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. ఎంపిక ప్రక్రియ ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్వహించబడుతుందని, పూర్తి వివరాలు చేవెళ్ల రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు.

# గ్రామ సభలతోనే ప్రజల సమస్యలకు పరిష్కారశీ

- ప్రజల సమస్యలకు గ్రామ సభలు ఎంతో దోహదపడతాయి.
- ఎమ్మార్వో సైదులు,సర్పంచ్ మంకాల శ్రీశైలం.
- ప్రజలు రోడ్ సేఫ్టీ పాటించలి,సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్



నందిగామ:జూన్ 08(విజన్ ఆంధ్ర న్యూస్): గ్రామ సభలతోనే ప్రజల సమస్యలకు పరిష్కారశీ. లభిస్తుందని,ప్రజల సమస్యలకు గ్రామ సభలు ఎంతో దోహదపడతాయని తహశీల్దార్
సైదులు,స్థానిక సర్పంచ్ మంకాల శ్రీశైలం అన్నారు.ప్రజాపాలన-- ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణను పురస్కరించుకుని సోమవారం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో ప్రత్యేక గ్రామసభ స్థానిక సర్పంచ్ మంకాల శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథులుగా తహశీల్దార్ సైదులు,సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ లు హాజరైయ్యారు.ఈ సందర్భంగా గ్రామప్రజలు పలు సమస్యలను గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్,అధికారులు మాట్లాడుతూ గ్రామసభల ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, గ్రామాభివృద్ధి,అర్హులకు సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలు సమర్థవంతంగా జరుగుతాయన్నారు.గ్రామస్తులు ప్రత్యేక గ్రామసభలతో పాటు గ్రామపంచాయతీ నిర్వహించే ప్రతి గ్రామసభలో పాల్గొని తమ సమస్యలను పరిష్కరించుకోవలన్నారు. గ్రామస్తుల సహకారంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని,అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు తమవంతు సహకారం అందించాలన్నారు.గ్రామసభలలో పచ్చదనం, బుసమస్యలు,రోడ్ సేఫ్టీ,రహదారి,పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ,వ్యవసాయం,ఆరోగ్యం, తాగునీరు,సాగునీరు,విద్యుత్ సరఫరా, అంగన్వాడీ కేంద్రాలు,ఉపాధి హామీ పనులు, గ్రామాభివృద్ధికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను రూపొందుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆవులమంద శివశంకర్,వార్డుసభ్యులు,అంగన్వాడి మహిళలు, డైరెక్టర్స్,పంచాయతీ కార్యదర్శి,వివిధ శాఖల అధికారులు,గ్రామస్తేలు తదితరులు పాల్గొన్నారు.

# బండకుంటతండాలో అభివృద్ధి పనులకు శ్రీకారం

- అండర్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన సర్పంచ్ కొమ్ము కృష్ణ...
- నందిగామ గ్రామపంచాయతీ ప్రజలకు మృగశిర కార్తి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్

నందిగామ:జూన్ 08 (విజన్ ఆంధ్ర న్యూస్): నందిగామ గ్రామపంచాయతీ పరిధిలోని బండ కుంటతండాలో స్థానిక సర్పంచ్ కొమ్ము కృష్ణ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.సోమవారం స్థానిక వార్డుసభ్యులు లింగం అద్వర్యం అండర్ డ్రైనేజ్ నిర్మాణం పనులకు సర్పంచ్ కొమ్ము కృష్ణ భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో ప్రతి పల్లె, ప్రతి తండా, ప్రతి గూడెంలో పార్టీలకతీతంగా అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తామని చెప్పారు. నందిగామ గ్రామపంచాయతీ, మండల ప్రజలకు, జిల్లా ప్రజలందరికీ మృగశిర కార్తె శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్,మండల



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేపల్లి కుమారస్వామి గౌడ్,షాద్ నగర్ మార్కెట్ కమీటీ డైరెక్టర్ చాకలి నర్సింలు,వార్డుసభ్యులు అగ్గి ప్రసాద్ గౌడ్,అగ్గి మమత సురేష్ గౌడ్,దారా సురేష్,శివగళ్ల సురేష్,శివగళ్ల ప్రవీణ్,చించేటి లత శివకుమార్ గౌడ్,బొమ్మగళ్ళ నర్సింలు,పట్నం కృష్ణ యాదవ్,గంగిశెట్టి సరిత మురళి, సుమలత నర్సింలు ,కిట్టు,నాయకులు బి జంగయ్య గౌడ్,చించేటి కృష్ణ గౌడ్,పిట్టల రాములు,గోవింద్ నాయక్,ఎర్రగారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ముప్పై నెలలు గడిచినా అభివృద్ధి శూన్యం

## :మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



భూపాలపల్లి జిల్లా జూన్ 08(విజన్ ఆంధ్ర ) కాంగ్రెస్ ప్రభుత్వంలో భూపాలపల్లి పట్టణం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు..

జిల్లా ఆసుపత్రి వ్యవస్థ అంతా “హస్త” వ్యస్తం గా ఉదని సింగరేణి వారసత్వ ఉద్యోగాలు అటకేక్కాయి.రేవంత్ రెడ్డి హైడ్రాకీ హిట్లర్ ఆదర్శం అనడానికి సిగ్గు చేటు. పేదలను రోడ్డు మీద పడేసిన నీకు వాళ్ళ ఊసురు తగులుతుంది... వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణాన్నికి అడ్డంకిగా మారిన కాంగ్రెస్ నాయకత్వం. హైకోర్టు ఆర్డర్ భేఖాతారు. పోలీస్ అధికారులు ఎమ్మెల్యే కు దాసోహం అయ్యారు. ఇండస్ట్రీయల్ పార్క్, ఇంటిగ్రేటెడ్ స్కూల్ శిలాఫలకాలకే పరిమితమయ్యాయి.

ఎంక్వయిరీ అనే జపం చేసి కార్మికుల నోర్లు మూస్తున్నారు.

నేను చేసిన అభివృద్ధి పనులన్ని కుంటు పట్టించారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 30 నెలలు గడిచింది.రెండున్నర సంవత్సరాలుగా గెలిచిన నాయకులు జిల్లా అభివృద్ధిని మర్చిపోయారు. గెలిచిన ఎమ్మెల్యే, ఈ జిల్లా నుండి రాష్ట్రాన్నికి మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న వారు వ్యక్తిగత అభివృద్ధి తప్ప ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారు. గతంలో నేను ఎమ్మెల్యే గా ఉన్నపుడు చేపట్టిన అభివృద్ధి పనులు ఇప్పటికి ప్రారంభం కాలేదు. భూపాలపల్లి జిల్లా అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయింది. అంబేద్కర్ సెంటర్ నుండి 2 ఇంక్లైన్ వరకు మరియు అంబేద్కర్ సెంటర్ నుండి కృష్ణాకాలని వరకు మంజూరు చేసిన నిధులను అప్పలంగా ఆయన సొంత ఊరికి పట్టుకెళ్లారు... ఇప్పటి వరకు కొత్త నిధులు రాలేదు. సింగరేణి డిస్మిస్ కార్మికులను విధులోకి తీసుకోకుండా వాళ్ళ జీవితాలతో ఆటలు ఆడుతున్నారు. ఎంక్వయిరీ పేరుతో వారి భయబ్రాంతులకు గురిచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డి నిసిగ్గుగా హైడ్రాకు ఆదర్శం హిట్లర్ అనిచెప్పడం దుర్మార్గం. హైడ్రా పేరుతో కూల్చివేతలు మొదలుపెట్టి పేద ప్రజలను నడి రోడ్డుపై పడేలా చేసిన రేవంత్ రెడ్డికి వాళ్ళ ఊసురు కొట్టుకుంటుంది అని హెచ్చరించారు. అదే విధంగా దేవాలయం పై కాంగ్రెస్ నాయకుల రాజకీయం ఏంది అని ప్రశ్నించారు. హైకోర్టు క్లియర్ ఆర్డర్ ఉన్నప్పటికీ ఆలయ నిర్మాణ పనులు అడ్డుకోవడం నిజంగా సిగ్గుమాలిన పని అని అన్నారు. అధికారుల మరియు స్థానిక ప్రజాప్రతినిది నిర్వహణ లోపం వల్ల జిల్లా ఆసుపత్రి వ్యవస్థ అంతా హస్తవ్యస్తంగా మారిందన్నారు.

## “పూర్వ విద్యార్థుల



మందమర్రి,జూన్ 8 (విజన్ ఆంధ్ర) : ఆదర్శ విద్యానికేతన్ హై స్కూల్ 2001-02 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. స్థానిక మంజునాథ ఫంక్షన్ హాల్ వేదికగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు సన్మానించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను కాసేపు గుర్తు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులకు గుర్తుగా పూర్వ విద్యార్థులు బహుమతులను అందించారు.

## వార్డు సభలో ప్రోటోకాల్ రగడ

### - ఫ్లెక్సీలో ఫోటోలు వేయరా..?



మందమర్రి,జూన్ 8 (విజన్ ఆంధ్ర ) : క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 17 వార్డులో సోమవారం నిర్వహించిన వార్డు సభలో ప్రోటోకాల్ రగడ చోటుచేసుకుంది. వార్డు సభలో భాగంగా అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో మున్సిపల్ చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి,వైస్ చైర్ పర్సన్ మిట్టపల్లి సరిత ఫోటోలు లేవంటూ చైర్ పర్సన్ భర్త రాజా రమేష్ మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ ను నిలదీశారు. కనీస ప్రోటోకాల్ ప్రకారం ఫ్లెక్సీలో పోటోలు వేయకుండా అధికార పార్టీ కాంగ్రెస్ కు పని చేస్తున్నారని విమర్శించారు. అనంతరం వార్డు సభను సాదాసీదాగా నిర్వహించారు.

## పల్లగుట్టలో బహిరంగ సభను విజయవంతం చేయాలి

### - ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 08, (విజన్ ఆంధ్ర): చిల్పూరు మండలంలోని పల్లగుట్ట గ్రామంలో నిర్వహిస్తున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జూన్ 9న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క పర్యటన నేపథ్యంలో సభ స్థలం వద్ద చేయాల్సిన ఏర్పాట్లను విద్యుత్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. నియోజకవర్గంలో 60.62కోట్ల విలువైన 7 విద్యుత్ సబ్ స్టేషన్లకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని వేలేరు మండలం పీచరలో 132/33 కేవి సబ్ స్టేషన్, చిల్పూర్ మండలం కొండాపూర్, జఫర్ గడ్ మండలం సాగరం, రఘునాథపల్లి మండలం కుర్చపల్లి గ్రామాలలో 33/11కేవి సబ్ స్టేషన్ల ప్రారంభోత్సవం మరియు చిల్పూర్ మండలం లింగంపల్లి, పల్లగుట్ట, నష్కల్ గ్రామాలలో 33/11కేవి సబ్ స్టేషన్లకు ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమర్క శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 7 మండలాల్లో ఇళ్లపై నుండి వెళ్తున్న 33/11కేవి, సర్వీస్ లైన్ల షిఫ్టింగ్ సంబందించిన సమస్యలను, అలాగే రఘునాథపల్లి మండల కేంద్రంలోని 132/33 కేవి సబ్ స్టేషన్ ను 220/132కేవి సబ్ స్టేషన్ గా అప్ గ్రేడ్ చేయాలని మంత్రిని కోరనున్నట్లు తెలిపారు. ఈ సబ్ స్టేషన్ల ఏర్పాటుతో నియోజకవర్గ పరిధిలో దాదాపు 90శాతం విద్యుత్ సమస్యలకు పరిష్కారం అయినట్లేనని అన్నారు. నియోజకవర్గ ప్రజలు, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే మా ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఒకే రోజు ఒకే చోట 7సబ్ స్టేషన్ల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు జరుగుతున్న సందర్భంగా నియోజకవర్గ రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, గ్రామ సర్పంచ్ ఎనగందుల నర్సింహ్మా రెడ్డి, ఆర్డీవో, తహసీల్దార్, విద్యుత్, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలకు యూరియా విక్రయం..

### సహస్ర ట్రేడర్స్‌కు స్టాప్ సేల్ ఆదేశాలు

బెల్లంపల్లి జూన్ 8 విజన్ ఆంధ్ర : కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామంలోని సహస్ర ట్రేడర్స్ ఎరువుల దుకాణంలో యూరియాను ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట చిల్లర ధర (ఎంఆర్పీ) కంటే అధిక ధరకు విక్రయిస్తున్నట్లు రైతుల నుంచి ఫిర్యాదులు రావడంతో మండల వ్యవసాయ శాఖ అధికారులుఏవో ఏఈఓ లు సోమవారం విచారణ చేపట్టారు.

యూరియా బుకింగ్ యాప్ ద్వారా ఎరువులు బుక్ చేసుకున్న రైతులు దుకాణానికి వెళ్లిన సమయంలో అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు. దీంతో అధికారులు దుకాణాన్ని తనిఖీ చేసి అమ్మకాల రికార్డులు, బిల్లులు, స్టాక్ వివరాలను పరిశీలించారు. ఫిర్యాదు చేసిన రైతు వాంగ్మూలాన్ని నమోదు చేశారు.

విచారణలో లభించిన ప్రాథమిక ఆధారాల మేరకు తదుపరి చర్యలు పూర్తయ్యే వరకు దుకాణంలో ఉన్న అన్ని రకాల ఎరువుల విక్రయాలను తాత్కాలికంగా నిలిపివేస్తూ స్టాప్ సేల్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు సమగ్ర నివేదికను బెల్లంపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులకు పంపినట్లు అధికారులు తెలిపారు.



ఎరువులను ఎంఆర్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ అధికారులు ప్రభాకర్ హెచ్రించచరించారు రైతులు కూడా ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు.

# జటప్రోలు సబ్ స్టేషన్ కు సుస్తా?

- సబ్ స్టేషన్ లో రాత్రి విధులలో అందుబాటులో లేని ఆపరేటర్స్
- ఊరంతా 24 గంటల కరెంటు...?చీకటిలో ఒక దళితవాడ ?
- గత కొన్ని రోజులుగా కాలనీలో కరెంటు స్తంభాలకు వెలుగని వీధి దీపాలు?
- పలుమార్లు చెప్పిన పట్టించుకోని గ్రామ పంచాయతీ అధికారులు?
- కురుస్తున్న వర్షాలకు రాత్రి వేళలో కరెంటు లేక దోమలతో నరకం చూస్తున్నా దళిత కాలనీవాసులు
- ధర్నాకు దిగుతం అంటున్న కాలనీవాసులు



కొల్లాపూర్ జూన్ 8 : (విజన్ ఆంధ్ర) ఎక్కడైనా మనుషులకు సుస్తులు జరాలు వస్తుంటాయి అది అందరికి తెలిసిన విషయం కానీ, ఒక సబ్ స్టేషన్‌కు ఆదివారం రాత్రి సూస్తయింది అది నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామ శివారులో ఉన్న సబ్టేషన్,, సబ్ స్టేషన్ లో రాత్రి ఆపరేటర్ అందుబాటులో ఉండి గ్రామంలో కరెంటు అంతరాయం వస్తే వెంటనే దాన్ని పరిష్కరించడానికి ఆయన విధులు ఉండాలి, ఇక ఆయనే అందుబాటులో లేకపోతే కురుస్తున్న వర్షానికి గంటల తరబడి కరెంటు పోయి దళిత కాలనీ వాసులు దోమలతో నానా ఇబ్బందులకు గురయ్యారు . అదే జటప్రోలు 10వ వార్డు ఎస్సీ కాలనీలో నివసించే 100 దళిత కుటుంబాలు. వాళ్లు 24 గంటల కరెంట్ సరఫరాకు దూరమయ్యారు?. గ్రామ సమీపంలో ఉన్న సబ్టేషన్ నుండి జటప్రోలు గ్రామా మొత్తానికి 24 గంటలు కరెంటు సరఫరాను కరెంటు అధికారులు ప్రజాప్రతినిధులు ఏర్పాటు చేశారు.

కానీ 10వ వార్డు దళిత కాలనీకి మాత్రం 24 గంటలు కరెంటును సరఫరా చేయడానికి కరెంట్ అధికారులు ఎందుకు కుల వివక్ష చూస్తున్నారు అని కాలనీవాసులు అధికారులను ప్రజాప్రతినిధులను గ్రామపంచాయతీ ని ప్రశ్నిస్తున్నారు. ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి కరెంటు లేక కాలనీవాసులు పిల్లాపాపలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని కాలనీవాసులు అన్నారు. గత కొన్ని రోజులుగా పగలు రాత్రిలలో దళిత కాలనీలకు కరెంట్ కష్టాలు ఎక్కువగా అయ్యాయని , విద్యుత్ (వినియోగదారుల హక్కులు) నిబంధనలు-2020లోని నిబంధన (10) ప్రకారం, విద్యుత్ పంపిణీ లైసెన్సు పొందిన సంస్థ ప్రజలందరికీ 24 గంటలూ నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలి. దీని ప్రకారం 24 గంటల విద్యుత్ సరఫరా అనేది వినియోగదారుల హక్కు. ఉద్దేశపూర్వకంగా అంతరాయం కలిగిస్తే నష్టపరిహారం కూడా పొందే హక్కు ఉంటుంది.దళిత కాలనీలకు కనీస విద్యుత్ సరఫరా కూడా



అందకపోవడంపై దళిత సంఘాలు, మానవ హక్కుల సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. వర్షంలో దోమలకు గురవుతున్న దళిత కాలనీ వాసులు, పోయిన కరెంటు ఎప్పుడు వస్తుందో అని కరెంటు కోసం ఎదురు చూస్తున్నారని కాలనీవాసులన్నారు. విద్యుత్ అధికారులు తక్షణమే 24 గంటల కరెంట్ సమస్యను పరిష్కరించాలని, ఏ కారణంతో అయినా దళిత కాలనీలకు కరెంట్ కట్ చేయకూడదని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వం “24 గంటల కరెంట్” హామీ ఇస్తున్నా, దళిత వాళ్లకు అది అందడం లేదు. సామాజిక వివక్ష, పేదరికం కారణంగా ఈ మౌలిక సౌకర్యం నుండి సమస్యపై అధికారులు స్పందించి, తక్షణ పరిష్కారం చూపించాలని ప్రజలు కోరుతున్నారు.

ఈ విషయంపై మండల విద్యుత్ ఏఈ విజ్ఞాన్ ను చరవాణి ద్వారా వివరణ కోరగా ఆయన స్పందించలేదు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**కుత్బుల్లాపూర్ ప్రజల వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**



కుత్బుల్లాపూర్, జూన్ 8 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజలు తమ ప్రాంతాల్లో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారం కోసం మాజీ శాసనసభ్యులు ను కలిసి వినతిపత్రాలు అందజేశారు. అలాగే పలువురు తమ కుటుంబ శుభకార్యాలకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికలను అందించి ఆశీర్వాదాలు కోరారు. షాపూర్‌నగర్‌లోని తన నివాసంలో ప్రజలను కలిసిన మాజీ ఎమ్మెల్యేకు స్థానికులు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, అంతర్గత రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సరఫరా తదితర మౌలిక వసతుల సమస్యలను వివరించి వినతిపత్రాలు సమర్పించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ హామీ ఇచ్చారు.

అభిమానంతో ప్రత్యేక ఫొటో బహూకరణ

మహాదేవపురం డివిజన్‌కు చెందిన ప్రసాద్ దుగ్యాల, మాజీ ఎమ్మెల్యేపై ఉన్న అభిమానానికి గుర్తుగా ప్రత్యేకంగా రూపొందించిన ఫొటోను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయనకు శ్రీశైలం గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

ఐఎన్‌టీయూసీ నాయకులకు అభినందనలు

కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘమైన లో వివిధ పదవులు పొందిన నాయకులు మాజీ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీశైలం గౌడ్, కార్మికుల సంక్షేమం కోసం మరింత కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం కాలనీలో బోర్‌వెల్ పనుల పరిశీలన

**- కాలనీ వాసులతో కలిసి సమస్యలపై ఆరా తీసిన రావుల శేషగిరి**

**- తాగునీటి సౌకర్యాల మెరుగుదలకు చర్యలు వేగవంతం చేయాలని సూచన**



కుత్బుల్లాపూర్, జూన్ 8: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం డివిజన్ జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం కాలనీలో చేపడుతున్న బోర్‌వెల్ పనులను భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో-కన్వీనర్, గాజులరామారం మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి పరిశీలించారు. కాలనీ వాసులతో కలిసి పనుల పురోగతిని సమీక్షిస్తూ స్థానిక సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన మౌలిక వసతులను కల్పించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కాలనీ అభివృద్ధికి అవసరమైన సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలు కూడా తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, మురళి తదితర నాయకులు, కాలనీ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నాయకులు చొరవ చూపడం అభినందనీయమని కాలనీ వాసులు పేర్కొన్నారు.

## ప్రజావాణిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి బీజేపీ నాయకుల వినతి



చేవెళ్ల, జూన్ 08 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మున్సిపల్, మండలంలోని గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీజేపీ, బీజేవైఎం నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, అత్తెల్లి అనంత్ రెడ్డి కోరారు. చేవెళ్ల మున్సిపల్, మండల పరిధిలోని గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. భారతీయ జనతా పార్టీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి సోమవారం చేవెళ్ల ఏడీఈ సాయినాథ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆర్డీవో ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణిలో అధికారులకు కూడా వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తరచూ విద్యుత్ అంతరాయాలు, తక్కువ వోల్టేజీ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామాలు, కాలనీల్లో నాణ్యమైన విద్యుత్ సరఫరా అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై స్పందించిన ఏడీఈ సాయినాథ్ సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవుని శర్వలింగం, జయసింహారెడ్డి, సత్యనారాయణ, తెలుగు శ్రీనివాస్, వెంకటేష్ పాగ, మల్గారి మధుకర్, గాజుల గూడెం శ్రీనివాస్ రెడ్డి, అల్లాడ అభిషేకర్ రెడ్డి, అంగరెల్లి రాజు, పీసరి శ్రీకాంత్ రెడ్డి, శివ, పురుషోత్తం రెడ్డి, మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అంప సైయ్యకు చేరువలో ఇద్దరూ - ముత్యాలా అన్న - మమ్మల్ని ఆదుకోండి





బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి )జూన్ 08:- మేము మంచాన పడ్డం అంప సైయ్యకు చేరువలో ఉన్నాం - ముత్యాలా అన్న - మమ్మల్ని ఆదుకోండని హృదయ వికార సంఘటనలు వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే బాల్కొండ కు చెందిన అలిశెట్టి రాజారామ్ (82) బి. సి. పద్మశాలి స్థానిక ఎన్టీఆర్ కాలనీలో మరొకరు స్థానిక నెహ్రూ నగర్ కాలనీలో నివసిస్తున్న ముదిరాజ్ ముది రాజ్ కులానికి చెందిన శ్రీమతి రాజవ్వ (70) చావడానికి సిద్దశీగా అంపశాయ్యపై ఉన్నారు. బాల్కొండ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ మమ్ముల్ని ముఖ్య మంత్రి సహాయ నిది మంజూరు చేయించి ఆదు కోవాలని ఇద్దరు రోగులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ విషయాన్ని మార్చ్ 10 వివిధ పత్రికల్లో వార్తలు వచ్చిన ముత్యాల సునిల్ కుమార్ కు విజ్ఞప్తి చేసిన ఏమి పట్టించు కోలేదని బాల్కొండ సీనియర్ జర్నలిస్ట్, సీనియర్ సీనియర్ సీటీజన్ నర్సింగ్ రావు ఆవేదన వ్యక్తం చేసారు. బాల్కొండ కు చెందిన అలిశెట్టి రాజారామ్ (82) శబరిమలై లో కొలువై ఉన్న అయ్యప్ప అంటే మహా భక్తి, అయ్యప్ప ఆలయానికి (03) మార్లు సైకిల్ పైన (01) సారి పాద యాత్రను శబరిమలై ఇలా (17) సార్లుగా వెళ్లడం జరిగింది. ఇందులో భాగంగా జనవరి 2025 నెలలో 41 రోజు అయ్యప్ప దీక్ష చేస్తూ ఉండగా చివరి రోజున కామరెడ్డి లో ఉన్నటువంటి అయ్యప్ప ఆల యానికి సైకిల్ పై బయలు దేరాడు ఎలాగో కామరెడ్డి చేరుకొనే సరికి సాయంత్రం 4:00 కాగా ఒక హోటల్లో టీ తాగి కామారెడ్డి అయ్యప్ప ఆలయం రోడ్డులోవెళ్తు ఉండగా సడన్ గా కళ్ళు తిరిగి పడిపోవటంతో తుంటి కాలు ఎముక విరిగి పోవడంతో అయ్యప్ప భక్తులు రాజారాం కుటుంబానికి సమాచారం ఇవ్వగ నిజామా బాద్ లోని ప్రముఖ ఆసుపత్రిలో చేర్పించడంతో లక్ష రూపాయల వరకు ఖర్చు కాబడింది ప్రస్తుతము నడ వలేని స్థితిలో మంచాన పడడం వల్ల సొంత ఇంటిని కాదని ప్రస్తుతశీ హరిజన కులానికి చెందిన ఇంటి యజమాని సురేష్ ఇంట్లో రాజారాం భార్యతో కిరాయి గా ఉంటున్నారని తెలుసుకున్న బాల్కొండ సీనియర్ సిటిజన్ సీనియర్ జర్నలిస్టు మరియు నిజాంబాద్ జిల్లా మానవ హక్కుల సామాజిక సాంస్కృతిక విభా గం అధ్యక్షులు బ్రహ్మరౌతు నర్సింగ్ రావుతో పాటు అల్ల కొండ ఖిల్లా పరిరక్షణ సమితి సంయుక్త కార్యదర్శి సూత్వవే సంతోష్ కుమార్ లు అలిశెట్టి రాజా రామ్ నివసిస్తున్న ఇంటికి వెళ్లగ రాజారామ్ మంచంపై కదలలేని స్థితిలో పడి ఉండడం ఇద్దరూ అవాక్క య్యారు.ఇదీ ఇలా ఉ ండగా స్థానిక నెహ్రూ నగర్ కాలనీలో నివసిస్తున్న ముదిరాజ్ ముది రాజ్ కులానికి చెందిన శ్రీమతి రాజవ్వ (70) భర్త సోమాజి నడ్పున్న కుమారుడిని గల్ఫ్ దేశాలకు పంపించారు. ఇంట్లో సమయానికి అన్నం పెట్టలేక ఆకలి చావుతో మరణించాడని కాలనీ వాళ్లందరికీ తెలుసు, భర్త మరణంతో నడ్పున్న సతిమని శ్రీమతి రాజవ్వ కు ఉన్నపలంగా చేతులు కాళ్లు పడిపోవడంతో మంచాన పడి ఉన్నారు.ఇది వరకే ముఖ్య మంత్రి సహాయ నిధికి మంజూరు గురించి 2024 లో పంపించగా ఇంతవరకు మంజూరు కాలేదు దీంతో కూడా ఆమె మరి నడవలేని లేవలేని స్థితిలో మంచానికి పరిమితమై ఉంది. ఈమెకు మూడు పూటలా అన్నం పెట్టె వారూ లేకుండా పోయారు.పైగా ఈమెకు ప్రతి నెల వృద్యాప్య పెన్షన్ కూడా ఇంట్లో వల్లే నొక్కేస్తున్నారు అని తెలిసింది. ఈమె పరిస్థితి చూసి కూడా నరసింగ రావు మరియు శత్వవే సంతోష్ కుమార్ చలించి పోయారు.

గ్రామ పెద్దలు పట్టించు కోరా ?

స్థానిక నెహ్రూ నగర్ కాలనీలో నివసిస్తున్న ముదిరాజ్ ముది రాజ్ కులానికి చెందిన శ్రీమతి రాజవ్వ (70) మంచాన పడి ఉన్నారని ఈమెకు ప్రతి నెల వృద్యాప్య పెన్షన్ ఇంట్లో వల్లే నొక్కేస్తున్నారురని దీనిపై బాల్కొండ లోని గ్రామ పంచాయతీ పాలక మండలి జోక్యం చేసుకొని శ్రీమతి రాజవ్వ కు న్యాయం చెయ్యాలని బాల్కొండ సీనియర్ జర్నలిస్ట్, సీనియర్ సీనియర్ సీటీజన్ నర్సింగ్ రావు విజ్ఞప్తి చేసారు.

సునీల్ అన్నకు విజ్ఞప్తి

బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గం కేంద్రంలోని అనేక గ్రామాల్లో ని నిరుపేదల ఇళ్లల్లో శుభ మరియు అశుభ కార్యక్రమాల్లో నేనున్నాని గత 30 సంవత్స రాలు నుండి భరోసా ఇస్తు న్నారు.ఇలా బాల్కొండ నియోజక వర్గంలో ఆపదలో ఉన్న నిరుపేదలకు తోపాటు ఆయా కుటుంబాల్లో శుభ కార్యాలకు హాజరవుతూ ప్రజల సంక్షేమం దృశ్య ఆపదలో ఉన్న వారికి ఆర్థికంగా ఆదుకోటనే ఉన్నారు పైగా 2020లో మహమ్మారి కోవిద్ రోజుల్లో కూడా జాతీయ రహదారి అయిన హైదరాబాదు నుండి కాశ్మీర్ వెల్లె జాతీయ రహదారి పై కాలినడకన వెళ్లే బాటసారిలకు మార్చ్ నుండి ఏప్రిల్ నెల వరకు ప్రతిరోజు అల్పాహారము భోజనాలు చపాతీలు బాటసారులకు ఇస్తూ సేవలు చేసారు. ఇదే విషయం వివిధ పత్రికల్లో మీడియా ద్వారా సామాజిక మధ్యంలో ప్రచారం కూడా జరిగింది.అలిశెట్టి రాజా రామ్ (82) మరియు శ్రీమతి రాజవ్వ (70) ఇద్దరు కూడా వైద్య ఖర్చులు కు పెట్టిన ఖర్చులు ముఖ్య మంత్రి సహాయ నిధి కింద దరఖాస్తు చేసుకుని ఉన్నారు వీరిద్దరి దరఖాస్తులు ఏ దిశలో ఉన్నాయో వెంటనే మంజూరు చేయించి ఇవ్వాలని బాల్కొండ సీనియర్ సిటిజన్ సీనియర్ జర్నలిస్టు మరియు నిజాంబాద్ జిల్లా మానవ హక్కుల సామా జిక సాంస్కృతిక విభాగం అధ్యక్షులు బ్రహ్మరౌతు నర్సింగ్ రావు తో పాటు మరో దినపత్రిక స్థానిక విలేఖరి సూత్రావే సంతోష్ కుమార్ ముత్యాల సునీల్ అన్నకు విజ్ఞప్తి చేస్తున్నారు.

అనాధ శరణాలయం ఏర్పాటు చేస్తాం - సహాయం చెయ్యండి.

బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గ కేశ్రీదంలో అనాధ శరణాలయం ఏర్పాటు చేస్తాం మని దాతలు ముందుకు రావాలని బాల్కొండ సీనియర్ సిటిజన్ సీనియర్ జర్నలిస్టు మరియు నిజాంబాద్ జిల్లా మానవ హక్కుల సామా జిక సాంస్కృతిక విభాగం అధ్యక్షులు బ్రహ్మరౌతు నర్సింగ్ రావు,అల్ల కొండ ఖిల్లా పరిరక్షణ సమితి సంయుక్త కార్యదర్శి డా,, డి. పవన్ కుమార్,సూత్వవే సంతోష్ కుమార్ పత్రిక ప్రము ఖంగా విజ్ఞప్తి చేసారు. బాల్కొండ లో అలిశెట్టి రాజా రామ్, శ్రీమతి రాజవ్వ లాంటి బాధితుల కోసం స్థానిక నకాష్ గల్లీ లోని శ్రీ నిమిషంబా ఆలయం వెనుక నిజామాబాదు పార్లమెంట్ సభ్యుల ఆర్థిక సహాయంతో నిర్మించిన నకాష్ సంగం -1 భావనం ను అనాధ శరణాలయంగ మార్చడానికి సిద్ధంగా ఉన్నామని నర్సింగ్ రావు వివరించారు. దాతలు ఎవరూ ముందుకు వస్తారో తెలపాలని నర్సింగ్ రావు విజ్ఞప్తి చేసారు.



# అసత్య ప్రచారాలతో బిజెపి కాలక్షేపం

## - పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్

మందమర్రి, జూన్ 8 (విజన్ ఆంధ్ర) : బీజేపీ నాయకులు వ్యక్తిగత విమర్శలు,అసత్య ప్రచారాలతో కాలక్షేపం చేస్తున్నారని రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్ ఆరోపించారు. ఆదివారం స్థానిక సూపర్ బజార్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రజా ప్రతినిధులపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని తెలిపారు. బీజేపీ నాయకులకు ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి పెంచిన గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలను తగ్గించాలని సవాలు విసిరారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు మల్లేశ్,ప్రభాకర్,శ్రీనివాస్,గోపు రాజాం,సత్యనారాయణ,సతీష్,రమేష్,లక్ష్మారెడ్డి,దీప,పుష్ప పాల్గొన్నారు.

# ఆకతాయిలకు ఎస్ఐ మేడా ప్రసాద్ ఝలక్

# అసాంఘిక కార్యకలాపాల్లపై ప్రత్యేక నిఘా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో**

**ఆకతాయిలకు ఎస్ఐ మేడా ప్రసాద్ ఝలక్**

**అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా**

**అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు**

**"శాంతిభద్రతల విషయంలో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు" - ఎస్ఐ మేడాప్రసాద్ హెచ్చరిక**

బూర్గంపాడు మండలం ప్రతినిధి జూన్ 8( విజన్ ఆంధ్ర ) : బూర్గంపహాడ్, జూన్ 8: బూర్గంపహాడ్ మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఆకతాయిలకు, అసాంఘిక శక్తులకు లిఎస్ఐ మేడా ప్రసాద్లి ఝలక్ ఇచ్చారు. మండల పరిధిలో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ఎస్ఐ మేడా ప్రసాద్ మాట్లాడుతూ:

ఆకతాయిలకు వార్నింగ్:లి బస్టాండ్, పాఠశాలలు, కాలేజీల వద్ద అమ్మాయిలను వేధించడం, బైక్లపై ర్యాష్ డ్రైవింగ్, గ్రామాల్లో గొడవలకు దిగడం లాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.

అసాంఘిక కార్యకలాపాలపై నిఘా:గంజాయి, గుడుంబా, పేకాట శిబిరాలు, అక్రమ ఇసుక రవాణా, అక్రమ గోవుల రవాణా,మద్యం బెల్ట్ షాపులపై ప్రత్యేక నిఘా పెట్టాం. సమాచారం అందిన వెంటనే దాడులు చేస్తాం.

జీరో టాలరెన్స్"శాంతిభద్రతల విషయంలో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గేది లేదు. చట్టం ముందు అందరూ సమానమే" అని స్పష్టం చేశారు.

అక్రమాలపై స్పెషల్ డ్రైవ్:లి పోలవరం బ్యాక్ వాటర్ ప్రభావిత గ్రామాలైన సారపాక, లక్ష్మీపురం లో వలస కూలీల ముసుగులో నేరాలకు పాల్పడుతున్న వారిపై ప్రత్యేకంగా నిఘా ఉంచాం.

ఇప్పటికే తీసుకున్న చర్యలు:

గత వారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 11 మందిని పట్టుకొని కోర్టులో హాజరుపరిచారు. అందులో ఇద్దరికి జైలు శిక్ష పడింది. బహిరంగంగా మద్యం సేవిస్తున్న కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రి గస్తీని ముమ్మరం చేశారు. ప్రజలకు విజ్ఞప్తి: "మీ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే 100కు డయల్ చేయండి లేదా స్టేషన్కు సమాచారం ఇవ్వండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం" అని ఎస్ఐ కోరారు. డీఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు నూతన డీజీపీ సూచనలను పక్కాగా అమలు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

# గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా గ్రామసభ



లింగాల గణపురం జూన్ 8(విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని సిరిపురం గ్రామంలో ప్రజా పాలన లో భాగంగా గ్రామసభను సర్పంచ్ చీటకోరుసంపత్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, వారు మాట్లాడుతూ గ్రామంలో రానున్న వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధులబారిన పడకుండా అందరూ కూడా ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని, ఎవరికైనా జ్వరం రెండు రోజులకు మించి ఉన్నట్లయితే స్థానిక హెల్త్ సెంటర్ వెళ్లి టెస్టులు చేయించుకోవాలి, తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా చేసి గ్రామపంచాయతీ చెత్త బండి లోకి ఇవ్వాలని సూచించారు, ఇప్పటికే ప్రభుత్వం ఏర్పడిన నుండి గ్రామానికి అనేక సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులు, ఇందిరమ్మ ఇల్లు, 20 లక్షల సిసి రోడ్లు, ఎంపీ నిధుల నుండి 10 లక్షల గౌడ సంఘం భవనం, ఎన్ఆర్ఈజీఎస్ నుండి మహిళా సమైక్య భవనం 10 లక్షల రూపాయలతో నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని మాట్లాడారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, మండల పంచాయతీ అధికారి, మండల రెవెన్యూ అధికారులు, మండల అగ్రికల్చర్ ఆఫీసర్, మండల హెల్త్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి,విద్యుత్ లైన్మెన్, అంగన్వాడి, ఆశ వర్కర్ సిఏలు, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## ఎస్పీ ని కలిసి ప్రజా సమస్యలను వివరించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

భూపాలపల్లి జిల్లా జూన్ 08( విజన్ ఆంధ్ర ) భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా సూపరిటెండెంట్ ఆఫ్ పోలీస్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి ప్రజా సమస్యలను ఎస్పీకి వివరించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మరియు భూపాలపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణ పై సమీక్ష సమావేశం

**-- ముగిసిన 99 రోజుల కార్యచరణ ప్రణాళిక**

**-- సంక్షేమం అభివృద్ధి పై గ్రామస్తులతో కలిసి పని చేస్తాం**

**-- సర్పంచ్ మేదరి ప్రతాప్ (టోనీ)**

కారేపల్లి,జూన్ 8 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక జూన్ 12 తో ముగియనుంది.కాగా ఆయా గ్రామపచాయతీలలో పాలకవర్గం చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమావేశాలు నిర్వహిస్తూ ప్రజల ద్వారా స్వీకరించబడిన దరఖాస్తులను అధికారులు పరిష్కరించనున్నారు.ఇందులో భాగంగా కారేపల్లి గ్రామపంచాయతీలో కార్యదర్శి నెహ్రూ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏవో బట్టు అశోక్ మాట్లాడుతూ రైతులు పంట అవశేషాలను కాల్చవద్దని,పంటను కాల్చడంతో దాని నుండి వెలుబడిన పొగతో ఆక్సిజన్ స్థాయిలు పడిపోయి కాలుష్యం పెరగడమే కాకుండా దాని పొగ పీల్చడం ద్వారా క్యాన్సర్ బారిన పడతారన్నారు.ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువ స్థాయిలో నమోదవుతాయని ముందస్తు చర్యలో భాగంగా వర్షాభవ పరిస్థితులకు తగ్గ పంటలు వేయాలన్నారు.మట్టి పరీక్షలు చేయించి దానికి తగ్గ పంటలను నాటాలన్నారు.విత్తన కొనుగోలు సమయంలో లైసెన్సుడ్ మందుల షాపులలోనే విత్తనాలు విక్రయించాలని, పంట దిగుబడికి హారిక కరమైన విత్తనాలు మాత్రమే ఎంచుకోవాలని సూచించారు.బిపిటి5204,టీజీ సోనా ఆర్ఎన్ఆర్15048,హెచ్ఎంటి



సోనా, జైశ్రీరామ్,డబ్ల్యూ జి ఎల్ 44 వంటి ప్రభుత్వం చే గుర్తింపబడిన పంటలకు మాత్రమే బోనస్ వర్తిస్తుందని తెలిపారు.మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్,సిపిఐ నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ... ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజలు తమ పనులను సత్వరమే పరిష్కరించుకోవచ్చని అన్నారు.విద్యుత్ శాఖ,మిషన్ భగీరథ,అంగన్వాడి,ఐకెపి అధికారులు గడచిన కాలంలో తాము చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రస్తుతం పరిష్కరించదగిన విషయాలపై చర్చించారు. సింగరేణి మండల పరిధిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినది మొదలు సకాలంలో పనులు పూర్తి చేయాలని అన్నారు.అభివృద్ధి విషయంలో లబ్ధిదారులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొన్న సరే నేరుగా మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించవచ్చునని తెలిపారు.సర్ ప్రక్రియను ఈనెల 25వ తారీకు నుండి బిఎల్వోలు ఇంటింటికి తిరుగుతూ సమాచారాన్ని నమోదు చేస్తారని, ప్రజలు అడిగిన డాక్యుమెంట్స్ ను బిఎల్ఓ లకు అందజేస్తూ అధికారులకు సహకరించాలని గ్రామ పాలన అధికారి తెలిపారు.అనంతరంసర్పంచ్ ప్రతాప్ (టోనీ) మాట్లాడుతూ..సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని,గ్రామపంచాయతీ అభివృద్ధి విషయంలో సమస్యలను గుర్తిస్తూ ఒక్కోటిగా వాటిని పరిష్కరిస్తున్నామన్నారు.కోతుల సమస్యను కొంతమేర తగ్గించామని,కారేపల్లి పెద్ద పంచాయతీ అయినందున విద్యుత్తు పోల్స్ అధికంగా మంజూరు చేయాలని,కారేపల్లిపరిధిలో లో– వోల్టేజ్ సమస్య తీవ్రంగా ఉన్నందున దాన్ని దృష్టిలో ఉంచుకొని శాఖ అధికారులు సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో,(ఎంపీఓ)మల్లెల రవీంద్ర ప్రసాద్, ఏవో బట్టు అశోక్ కుమార్, విద్యుత్ శాఖ ఏఈ వెంకన్న,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్రావు,ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు,జిపిఓ బంపర్,ఉప సర్పంచ్ భాగ్యమ్మ,వార్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్,సిపిఎం నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు,అంగన్వాడి సూపర్వైజర్,అంగన్వాడి టీచర్లు,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్‌లో రూ.500 కోట్ల ప్రభుత్వ భూములపై కన్ను!

- 14 ఎకరాల లావణి పట్టా భూములపై అక్రమాల ఆరోపణలు
- ఆక్రమణలు, ప్లాటింగ్, నిర్మాణాలను అడ్డుకోవాలని కలెక్టర్‌కు వినతి
- భవిష్యత్ ప్రజా అవసరాల కోసం భూములను కాపాడాలని డిమాండ్



కుత్బుల్లాపూర్, జూన్ 8 (విజన్ ఆంధ్ర): మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా బాచుపల్లి మండలం నిజాంపేట్ గ్రామంలో సుమారు రూ.500 కోట్ల విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణల ముప్పులో ఉన్నాయని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు అందింది. నిజాంపేట్ బీజేపీ మాజీ అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ ఆధ్వర్యంలో స్థానికులు ఈ ఫిర్యాదును సమర్పించారు. వారు ఇచ్చిన ఫిర్యాదు వివరాల ప్రకారం, నిజాంపేట్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 233/22, 233/24, 233/25, 233/26, 233/27లలో ఉన్న సుమారు 14 ఎకరాల ప్రభుత్వ లావణి పట్టా భూములపై అక్రమ ఆక్రమణలు, అనధికార నిర్మాణాలు, ప్లాటింగ్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కొందరు రాజకీయ నాయకులు, ప్రైవేట్ వ్యక్తులు, అధికారుల సహకారంతో ప్రభుత్వ ఆస్తులపై కన్నేశారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో హైకోర్టులో విచారణకు వచ్చిన డబ్ల్యూపీ నెం.13469/2011 కేసులో రెవెన్యూ శాఖ సమర్పించిన నివేదికలను ప్రస్తావిస్తూ, ప్రొసీడింగ్స్ నెం. ఇ/1741/2008, తేదీ 10-03-2010 ప్రకారం సర్వే నంబర్లు 233/24, 233/25, 233/26లలోని సుమారు 12 ఎకరాల భూమిని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే 06-04-2026న తహసీల్దార్ కార్యాలయం జిల్లా యంత్రాంగానికి పంపిన నివేదికలో కూడా ప్రభుత్వ భూముల రక్షణకు అత్యవసర చర్యలు అవసరమని సూచించిన విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. నిషేధిత జాబితాలో ఉన్న భూములకు సంబంధించి కుత్బుల్లాపూర్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ద్వారా జరిగినట్లు చెబుతున్న రిజిస్ట్రేషన్ల చట్టబద్ధతపై సమగ్ర విచారణ జరపాలని ఫిర్యాదుదారులు కోరారు. భూముల యాజమాన్య హక్కులు, ప్రభుత్వ ఉత్తర్వులు, పెండింగ్ న్యాయ వివాదాలపై పూర్తి స్థాయిలో పరిశీలన చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం భూములపై కొనసాగుతున్న జేసీబీ పనులు, భూసమీకరణ, ప్లాటింగ్, నిర్మాణ కార్యకలాపాలను తక్షణమే నిలిపివేసి, ప్రభుత్వ భూముల హద్దులను నిర్ధారించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆక్రమణలను తొలగించి భూములను పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావాలని కోరారు. నిజాంపేట్ ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఈ విలువైన భూములను భవిష్యత్తులో ప్రభుత్వ ఆసుపత్రి, జూనియర్ కళాశాల, మినీ స్టేడియం, పార్కు తదితర ప్రజా అవసరాల కోసం భద్రపరచాలని ఆకుల సతీష్ సూచించారు. అవసరమైతే ప్రభుత్వ హక్కుల పరిరక్షణ కోసం ఉన్నత న్యాయస్థానాల్లో అప్పీలు, రివ్యూ పిటిషన్లు దాఖలు చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు. ప్రజా ఆస్తుల పరిరక్షణలో జిల్లా యంత్రాంగం వెంటనే జోక్యం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ కోరారు. ఈ కార్యక్రమంలో నల్ల జయశంకర్ గౌడ్, పి.బి. శ్రీనివాస్, ఎల్ల స్వామి, పాండు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అవసరాలను తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

కాటారం, జూన్ 8 (విజన్ ఆంధ్ర): ప్రజల అవసరాలను తీర్చడమే ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని, అందుకు గ్రామ సభలను వేదికగా చేసుకొని ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం చింతకానిలో సర్పంచ్ రేవెల్లి పద్మ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ముఖ్యఅతిథిగా హాజరై ఆమె ప్రసంగించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి దిశగా మంథని ఎమ్మెల్యే, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అనేక ప్రజోపయోగ పనులు చేపట్టేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించి అట్టడుగు వర్గాలకు ఆసరాగా ప్రభుత్వం నిలుస్తున్నదని పేర్కొన్నారు. రాబోయే కాలంలో అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు తప్పనిసరిగా కట్టించి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ ప్రియాంక, కాటారం టు ఎస్సై రాజశేఖర్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. కాటారంలో సర్పంచ్ పంతకాని సడవలి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ప్రజలకు అవసరమైన పనులు చేపట్టి ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి శగీర్ ఖాన్ నివేదిక సమర్పించారు. ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి: వడ్ల మంజుల

చేవెళ్ల, జూన్ 08 (విజన్ ఆంధ్ర): మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందాలని, చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల కోరారు. చేవెళ్లలో నిర్వహించిన భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) నిర్మాణ సభలో పాల్గొన్న ఆమె మహిళలతో కలిసి ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ... మహిళలపై లైంగిక దాడులు, గృహహింస, వరకట్న వేధింపులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల భద్రతలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. నాలుగు మండలాల కొత్త కమిటీలను ఎన్నుకుని, చేవెళ్ల అధ్యక్ష, కార్యదర్శులుగా లలిత, వెంకటమ్మ, మొయినాబాద్ లో బాలమణి, యాదమ్మ, శంకర్‌పల్లిలో రాములమ్మ, అమృత, షాబాద్‌లో పద్మ, నాగమల్లిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో మాధవి, జయమ్మ, యశోద, అంజమ్మ, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన గ్రామాల కోసం చెత్తను వేరు చేయాలి: శంకర్ లాల్

చేవెళ్ల, జూన్ 08 (విజన్ ఆంధ్ర): పరిశుభ్రమైన గ్రామాల కోసం చెత్తను వేరు చేసి నిర్దేశిత డబ్బాల్లో వేయాలని స్పెషల్ ఆఫీసర్ శంకర్ లాల్ అన్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం చేవెళ్ల మండలంలోని నాంచెరి గ్రామంలో సర్పంచ్ పులుమామిడి అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తడి, పొడి చెత్తతో పాటు ఇతర వ్యర్థాలను నాలుగు రకాలుగా వేరు చేసి గ్రీన్, యెల్లో, ఎరుపు, నలుపు రంగుల డబ్బాల్లో వేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ మండల అధికారి రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలని వివరించారు. మహిళా సంఘాల సభ్యులు చెత్త నిర్వహణ, పరిశుభ్రత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పూర్ణచందర్, గ్రామ కార్యదర్శి జంగం శివకుమార్, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, వీవోఏ, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆలూరు పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, కారోబార్, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు తీరని అన్యాయం

- ఏఐటీయూసీ
- జీవో నెం.6 వెంటనే ఉపసంహరించాలి
- రెండో వేతన సవరణ కమిషన్ అమలు చేయాలని డిమాండ్



కుత్బుల్లాపూర్, జూన్ 8 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో నెం.6 మున్సిపల్ కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తోందని ఏఐటీయూసీ నాయకులు ఆరోపించారు. రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఈ జీవో ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ యేసురత్నం మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, దీర్ఘకాలంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని ఎన్నో సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. కార్మిక సంఘాలు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకోలేదని అన్నారు. కార్మికుల ఆర్థిక, సామాజిక భద్రత కోసం రెండో వేతన సవరణ కమిషన్ (పీఆర్సీ)ని వెంటనే ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉద్ధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ పోరాటాలకు మున్సిపల్ కార్మికులందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కోశాధికారి వి. హరినాథ్‌రావు, మున్సిపల్ కార్మికులు, యూనియన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి: దేవర సమత వెంకట్ రెడ్డి

చేవెళ్ల, జూన్ 08 (విజన్ ఆంధ్ర): ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని గ్రామాభివృద్ధికి సహకరించాలని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతవెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు ఇబ్రహీంపల్లిలో నిర్వహించిన వార్డు సభలో ఆమె మాట్లాడారు. వర్షాకాల సన్నద్ధత, సురక్షిత తాగునీటి సరఫరా, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ, వనమహోత్సవం, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, వరదల నిర్వహణ, ప్రజల భద్రత అంశాలపై చర్చించారు. గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి, స్పెషల్ ఆఫీసర్ పద్మావతి, కౌన్సిలర్ పి.మధుసూదన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు ఎన్ను జంగారెడ్డి, మల్లేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే

# ప్రజావాణి లక్ష్యం

చేవెళ్ల, జూన్ 08 (విజన్ ఆంధ్ర): ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారి సూచించారు. సోమవారం చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని వివిధ శాఖల అధికారులను పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖకు సంబంధించిన ఒకటి, పింఛన్లకు సంబంధించిన మూడు దరఖాస్తులు అందాయి. మొత్తం నాలుగు వినతులను సంబంధిత శాఖలకు పంపించి తక్షణ పరిశీలన చేపట్టి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుదారులకు లిఖితపూర్వకంగా సమాధానాలు అందించాలని సూచించారు. అలాగే గతంలో అందిన దరఖాస్తుల పురోగతిని సమీక్షించి పెండింగ్ అంశాలపై అవసరమైన చర్యలు చేపట్టాలని నిర్దేశించారు. ప్రజలు ప్రభుత్వ సేవలను పొందేందుకు ప్రజావాణి వేదికను వినియోగించుకోవాలని తెలిపారు.

## తమ్మిశెట్టి శ్రీనివాస్ కి ఎంపీడీవో సన్మానం



కారేపల్లి,జూన్ 9(విజన్ ఆంధ్ర) : మండల కేంద్రమైన కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బోర్డు పాఠ్య పుస్తక రచనా కమిటీలోకి తీసుకోనబడిన చరిత్ర అధ్యాపకులు తమ్మిశెట్టి శ్రీనివాస్ ను సోమవారం ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులకు చదువుపై ఆసక్తి కలిగేలా సులభమైన భాషలో పాఠ్యపుస్తకాలను రచించాలని సూచించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించడమే కాకుండా ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేస్తుందన్నారు.కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా కళాశాల విద్యార్థులు రాణిస్తూ నేడు ఉన్నత పదవుల్లో ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ విజయ కుమారి అధ్యాపక బృందం,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికారిక ఫ్లెక్సీలో స్థానిక ఎమ్మెల్యే ఫోటో లేకపోవడం బాధాకరం

- వార్డు సమస్యలు పరిష్కరించిన తర్వాతే మరో సభ ఏర్పాటు చేయాలి
- సీసీ రోడ్లపై ప్రమాదకరంగా మారిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మ్యాన్‌హోల్స్
- డ్రైనేజీ, రోడ్ల సమస్యలను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలి
- గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 20వ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్





గజ్వేల్, 08 జూన్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 20వ వార్డులో సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వార్డు సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ వార్డు సభ వేదిక వద్ద ఏర్పాటు చేసిన అధికారిక ఫ్లెక్సీ పై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహా నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుతం స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్రం అధికారిక ఫ్లెక్సీలో లేకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. స్థానిక శాసనసభ్యుని ఫోటోను విస్మరించడం నిబంధనలకు విరుద్ధమని, ఇది ముమ్మాటికీ ప్రోటోకాల్ ఉల్లంఘించడమేనని ఆయన మండిపడ్డారు. వార్డు సభలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను పూర్తిగా పరిష్కరించిన తర్వాతే మరో సభను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అప్పుడే ప్రజలకు అధికారులపై, నాయకులపై నమ్మకం ఏర్పడుతుందని స్పష్టం చేశారు. వార్డులోని సీసీ రోడ్లపై ప్రమాదకరంగా మారిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మ్యాన్‌హోళ్లను తక్షణమే మరమ్మతు చేయాలని కోరారు. వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ, రోడ్డు వంటి ఇతర సమస్యలను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఉపశమనం కలిగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

- ఏఓ పసునూరి వినయ్‌కుమార్



బోనకల్, జూన్ 08( విజన్ ఆంధ్ర) : బోనకల్ మండలంలోని విత్తన దుకాణాలు సీడ్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది బోనకల్ ఏఓ వినయ్‌కుమార్, సోమవారం బోనకల్ హెడ్ కానిస్టేబుల్ తనిఖీలు నిర్వహించారు. ప్రస్తుతం వానాకాలం సీజన్ సమీపిస్తున్న సందర్భంగా వచ్చినటువంటి విత్తనాలు వాటికి సంబంధించిన ఇన్వాయిసులు ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు మరియు స్టాక్ రిజిస్టర్స్ తనిఖీ చేశారు. విత్తనం అమ్మే డీలర్లు కచ్చితంగా ఇన్వాయిస్లు పిసిలు కలిగి ఉండాలని మరియు స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు. ఎవరైనా సరియైన డాక్యుమెంట్స్ లేకుండా విత్తనాలమ్మినట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. అందరూ విత్తన చట్టం 1966 లోబడి విత్తనాల అమ్మాలని సూచించారు. స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా తెలుగులోనే రాయాలని సూచించారు.డిటి కాటన్ న నిషేధించబడినదని ఎవరైనా అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకవేళ గ్రామాలలో రాత్రిపూట ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం ఉన్నట్లయితే వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారికి మరియు పోలీసు శాఖకు ఫిర్యాదు చేయాలని డీలర్లకు సూచించారు. ఎటువంటి సమాచారం వచ్చినా వెంటనే మండల వ్యవసాయ అధికారి కానీ దగ్గర్లో ఉన్న పోలీస్ వారికి కానీ సమాచారం ఇవ్వాలని చెప్పారు.

## ప్రజా సమస్యలు చర్చించడాని గ్రామ సభలు దోహదం

కుల్కచర్ల, జూన్, 08 (విజన్ ఆంధ్ర): ప్రజా సమస్యలు చర్చించడానికి గ్రామ సభలు దోహదపడతాయని ఎంఈవో హబీబ్ అహ్మద్, చెరువు ముందలి తండా సర్పంచి రవీందర్ తెలిపారు. 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా కుల్కచర్ల మండలం చెరువు ముందలి తండాలో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజా పాలనలో భాగంగా తండాలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టాలనే విషయాలను చర్చించడం జరిగిందన్నారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధ్య పనులు, ఉపాధి హామీ, వంటి పనులకు ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చినట్లు వివరించారు. అంతేకాకుండా తండాలో ఇంకా ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టాలనే విషయాలను ప్రజలను అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లలిత, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నవీన్, అంగన్వాడీ టీచర్ లలిత, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- మహిళలు, విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలి: ఏసీపీ కిరణ్



బెల్లంపల్లి, జూన్ 8 విజన్ ఆంధ్ర: యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా జాగ్రత్త పడాలని, వాటికి అలవాటు పడితే భవిష్యత్తు అంధకారమవుతుందని ఏసీపీ వి. కిరణ్ కుమార్ హెచ్చరించారు. బెల్లంపల్లి పట్టణంలోని టేకులబస్తీలో సోమవారం నిర్వహించిన 15వ వార్డు వార్డు సభలో ఆయన మాట్లాడారు. త్వరలో పాఠశాలలు, కళాశాలలు పున ప్రారంభం కానున్న నేపథ్యంలో మహిళలు, విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆకతాయి చేష్టలు, వేధింపులు ఎదురైతే వెంటనే 112కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పారు. 'ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన ఈ వార్డు సభకు కౌన్సిలర్ చింతల వసంత అధ్యక్షత వహించారు. ఘన వ్యర్థాల నిర్వహణ, వర్షపు నీటి సంరక్షణ, మురుగునీటి కాలువల పూడికతీత, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ, మొక్కల పెంపకం తదితర అంశాలపై ఆమె ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ఏసీపీ పుల్యాల రవికుమార్ మాట్లాడుతూ యువత మంచి ఆలోచనలతో ముందుకు సాగాలని, తల్లిదండ్రులను గౌరవించాలని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటేనే ఉన్నత భవిష్యత్తు సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో సీఐ శ్రీనివాసరావు, ఏఎస్ఐ గోపాల్, పురపాలక శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# బొగ్గుల సురేష్‌ను సన్మానించిన మున్సిపల్ చైర్‌పర్సన్ చందన రవీందర్



గజ్వేల్, 08 జూన్ 2026 (విజన్ ఆంధ్ర) : గజ్వేల్ పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ నూతన కమిటీ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన బొగ్గుల సురేష్‌ను సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్ మాట్లాడుతూ భక్తిభావానికి, క్రమశిక్షణకు నిలయమైన అయ్యప్ప ఆలయ కమిటీ బాధ్యతలను చేపట్టడం సంతోషకరమన్నారు. రాబోయే కాలంలో ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ మరింత కృషి చేయాలని, ఆలయ శ్రేయస్సుకు, ధార్మిక కార్యక్రమాలకు మున్సిపల్ పాలకవర్గం తరఫున ఎల్లప్పుడూ పూర్తి సహకారం ఉంటుందని వారు తెలిపారు. అనంతరం ఆలయ అధ్యక్షుడు బొగ్గుల సురేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఆలయ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు దేవాలయ కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని, భక్తుల సౌకర్యార్థం పాలకమండలి సభ్యులతో కలిసి అంకితభావంతో పనిచేస్తానన్నారు.

# మున్సిపల్ పరిధిలోని వార్డులలో వార్డు సభలు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 8 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 4,6,7,9,16 వార్డులలో వార్డు కౌన్సిలర్ల అధ్యక్షతన వార్డు సభలు ఏర్పాటు చేశారు. ఈ వార్డు సభలకు ముఖ్యఅతిథిగా పురపాలక సంఘ చైర్ పర్సన్ దండి లక్ష్మి హాజరయ్యారు.వార్డు సభలు నిర్వహించిన అనంతరం రోడ్లను శుభ్రపరచడం, డ్రైనేజీలు క్లీన్ చేయడం, మొక్కలు నాటడం,స్ప్రే చేయించడం, బ్లీచింగ్ చల్లించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ వ్యక్తిగత శుభ్రత తో పాటు పట్టణ పరిశుభ్రత కోసం భాగస్వాములు కావాలని, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ ప్రకారం చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి పురపాలక సంఘ వాహనానికి అందించాలని,వార్డ్ సమస్యలు ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు పిల్లి తిరుపతి, గడిపె సంపత్, వైద్యం కిరణ్ ప్రసాద్,కో ఆప్షన్ మెంబర్ పున్న లావణ్య, మున్సిపల్ అధికారులు,జవాన్ లు మెప్మా రిసోర్స్ పర్సన్స్,ఆశా వర్కర్ లు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




# 17వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభ

- ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్‌కార్ పద్మాబాయి నర్సింగరావు
- మహిళల భద్రత, షీ టీమ్స్ పనితీరుపై అవగాహన కల్పించిన పోలీసులు

గజ్వేల్, 08 జూన్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు రైతు వేదిక వద్ద 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా వార్డు సభను సోమవారం రోజు నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్‌కార్ పద్మాబాయి నర్సింగరావు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, షీ టీమ్ స్పెషల్ పోలీస్ కానిస్టేబుల్ మహేష్, ఆంజనేయులు, స్థానిక వార్డు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్‌కార్ పద్మాబాయి నర్సింగరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వార్డు సభల్లో ప్రజలు భాగస్వాములై తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావడం సంతోషకరమన్నారు. సభలో స్థానికులు ప్రధానంగా సీసీ రోడ్ల నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలతో పాటు, నివాస ప్రాంతాల్లో పెరిగిన పిచ్చి మొక్కల వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను తమ దృష్టికి తెచ్చారని వారు పేర్కొన్నారు. ఈ సమస్యలన్నింటినీ త్వరలోనే పరిష్కరించే దిశగా మున్సిపాలిటీ తరఫున కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా షీ టీమ్ ప్రతినిధులు మహిళల భద్రతపై ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పించారు. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా 2014లో తెలంగాణ రాష్ట్రంలో మహిళల భద్రత కోసం నాటి కేసీఆర్ ప్రభుత్వం 'షీ టీమ్'ను ఏర్పాటు చేసిందన్నారు. మహిళలు సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించాలనే ఉన్నత లక్ష్యంతో ఈ వ్యవస్థ పనిచేస్తుందన్నారు. రద్దీగా ఉండే ప్రదేశాలలో లేదా మరెక్కడైనా మహిళలను కించపరిచేలా, వేధించేలా ప్రవర్తించే వారిపై షీ టీమ్ కఠినంగా వ్యవహరిస్తుందని పోలీసులు తెలిపారు. బాధితుల పక్షాన నిలబడి వారికి తగిన న్యాయం అందిస్తామన్నారు. ఇటీవలి కాలంలో కొంతమంది యువకులు బైక్ రేసింగ్‌లకు పాల్పడటం, మద్యపానానికి లొంగిపోవడం లేదా గంజాయి వంటి వ్యసనాలకు బానిసై అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పోలీసులు ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి వారిని గుర్తించి, వారి తల్లిదండ్రుల సమక్షంలో తగిన కౌన్సెలింగ్ ఇచ్చి, వారిలో పరివర్తన తీసుకువచ్చేలా షీ టీమ్స్ నిరంతరం కృషి చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పురపాలక సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

- ప్రైవేట్ పాఠశాలల ఫీజు దోపిడీని అరికట్టాలి
- హుస్నాబాద్ పట్టణ ఏబీవీపీ డిమాండ్




హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 8 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నగరంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను వెంటనే మెరుగుపరచాలని, అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఏబీవీపీ నగర కార్యదర్శి బత్తుల రాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ జూన్ 15 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ముందుగానే కల్పించాలని పాఠశాలల్లో మరుగుదొడ్లను శుభ్రపరచడంతో పాటు అవసరమైన చోట కొత్త సౌచాలయాల నిర్మాణం చేపట్టాలని, తరగతి గదుల్లో పూర్తి స్థాయిలో బల్లలు, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు ఇష్టారాజ్యంగా పుస్తకాలు విక్రయిస్తూ, అధిక ఫీజులు వసూలు చేసి తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నారని విద్యాలయాలను వ్యాపార కేంద్రాలుగా మార్చి విద్యను వ్యాపారంగా నిర్వహించడం దురదృష్టకరమని అనేక ప్రైవేట్ పాఠశాలల్లో సరైన మౌలిక వసతులు, ఆట స్థలాలు, పార్కింగ్ సదుపాయాలు లేకపోయినా యథేచ్ఛగా నిర్వహిస్తున్నారని, ఇటువంటి పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం మరియు తల్లిదండ్రుల ప్రయోజనాల దృష్ట్యా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ హుస్నాబాద్ నగర ఉపాధ్యక్షులు సంతోష్,అంజి,నగర సంయుక్త కార్యదర్శులు రంజిత్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ధరల పెరుగుదలపై సీపీఐ ధర్నా

- ధరల పెరుగుదలపై సీపీఐ ధర్నా
- జూన్ 10న మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట భారీ ఆందోళనకు పిలుపు
- నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని పార్టీ డిమాండ్
- పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలపై కేంద్రంపై విమర్శలు
- ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని సీపీఐ విజ్ఞప్తి
- ధరల నియంత్రణ కోసం ఐక్య పోరాటమే మార్గమని నాయకుల పిలుపు



జగద్గిరిగుట్ట, జూన్ 8 (విజన్ ఆంధ్ర): నిత్యావసర వస్తువుల ధరలు నిరంతరం పెరుగుతుండటంతో ప్రజల జీవనభారం తీవ్రంగా పెరిగిందని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మేడ్చల్ జిల్లా సమితి పేర్కొంది. ఈ సమస్యలపై ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ జూన్ 10న మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించింది.

ఈ నేపథ్యంలో సోమవారం జగద్గిరిగుట్టలోని సీపీఐ కార్యాలయం వద్ద ధర్నా గోడపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కే. ఏసురత్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగా పెట్రోల్, డీజిల్ ధరలు గణనీయంగా పెరిగాయని, దాని ప్రభావం నిత్యావసర వస్తువులపై పడటంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ధరలు పెరుగుతున్నప్పటికీ ప్రజల ఆదాయాలు పెరగకపోవడం వల్ల జీవన వ్యయం అసహనీయ స్థాయికి చేరిందని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. జూన్ 10న జరిగే కలెక్టరేట్ ధర్నాలో ప్రజలు, కార్మికులు, రైతులు, యువజనులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా సమితి కోరింది. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు, జిల్లా కౌన్సిల్ సభ్యులు నరసింహారెడ్డి, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, నాయకులు దేవనందం, జానకిరామ్, ఇమామ్, కృష్ణ, నాగేష్ చారి, యువజన నాయకుడు కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ డిస్టలరీలో ప్రమాదంలో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలని ప్రజావాణిలో వినతి

చౌటకూర్, జూన్ 08 (విజన్ ఆంధ్ర) చౌటకూర్ మండలం కేంద్రంలో నాలుగు సంవత్సరాల క్రితం చౌటకూర్ గ్రామంలోని ఎంపీ డిస్టరీ కంపెనీలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన దమ్మి కిష్టయ్య కుటుంబానికి ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరుతూ బాధిత కుటుంబ సభ్యులు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఆ సమయంలో కంపెనీ యాజమాన్యం, గ్రామ సర్పంచ్ మరియు గ్రామ పెద్దల సమక్షంలో మృతుడి కుమారుడు దమ్మి హేమంత్‌కు శాశ్వత ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటి వరకు ఆ హామీ అమలు కాలేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పల్లె ప్రభుకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబం తరఫున జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిని పరిశీలించిన కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత శాఖ అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం లేబర్ కమిషనర్‌తో మాట్లాడిన సందర్భంగా, ఈ అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకుని పది రోజులలోగా పరిష్కారం చూపేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. దీంతో బాధిత కుటుంబానికి న్యాయం జరుగుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. ఉద్యోగ హామీ అమలు చేసి దమ్మి హేమంత్‌కు శాశ్వత ఉపాధి కల్పించాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## టీజీ 20కి ఎంపికైన ఇషాంత్ ను సన్మానించిన విక్రమ్ గౌడ్



గజ్వేల్, 08 జూన్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన బాకీ స్వామి – లావణ్య దంపతుల కుమారుడు బాకీ ఇషాంత్ ప్రతిష్టాత్మక 'తెలంగాణ క్రికెట్ ప్రీమియర్ లీగ్ (టిజి 20)' హైదరాబాద్ ఛాంపియన్ జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం గజ్వేల్‌లో గౌడ సంఘం యువ నాయకుడు విక్రమ్ గౌడ్ ఇషాంత్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ అకుంఠిత పట్టుదల, క్రీడా స్ఫూర్తితో క్రికెట్‌లో రాణిస్తూ ఇషాంత్ టిజి 20 టోర్నమెంట్‌కు సెలెక్ట్ కావడం గజ్వేల్ ప్రాంతానికే గర్వకారణమన్నారు. ఇషాంత్‌కు క్రికెట్‌లో ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉందని, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి గజ్వేల్ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే, ఇషాంత్ క్రీడల్లో ఈ స్థాయికి ఎదగడానికి వారి తల్లిదండ్రులు అందించిన ప్రోత్సాహం, పాత్ర ఎంతో ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నరేష్, నవీన్, స్వరాజ్, బాకీ స్వామి లావణ్య దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## లారీ స్కూటీ ఢీకొన్న ఘటనలో ఓ మహిళ తీవ్ర గాయం

బూర్గంపాడు మండల ప్రతినిధి జూన్ 8 విజన్ ఆంధ్ర ) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని మర్రికుంట సమీపంలో సోమవారం లారీ స్కూటీ ఢీకొన్న ఘటనలో ఓ మహిళ తీవ్రంగా గాయపడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఈ ప్రమాదంలో స్కూటీపై ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలు ఒకరికి తీవ్ర గాయాలు కాగా మరొకరికి స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు క్షేత్రగాతులను వెంటనే ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సింది ఉంది

# సమస్యల పరిష్కారానికే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

### -బొడ్మట్‌పల్లి గ్రామంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహణ
### -నా గ్రామం నా బాధ్యత
### - సర్పంచ్ అవినాష్ కుమార్



టేక్మాల్ జూన్ 8: విజన్ ఆంధ్ర: మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని బొడ్మట్‌పల్లి గ్రామంలో "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్"లో భాగంగా సోమవారం ప్రత్యేక గ్రామసభను గ్రామ సర్పంచ్ తలారి అవినాష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ ప్రజలకు పారిశుధ్యం, చెత్త వర్గీకరణ, గ్రామాభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) యాదయ్య హాజరై మాట్లాడారు. గ్రామాల్లో పరిశుభ్రతను కాపాడేందుకు ప్రతి కుటుంబం తడి చెత్త, పొడి చెత్త, సానిటరీ చెత్త, విషపూరిత చెత్తను విడివిడిగా సేకరించి గ్రామపంచాయతీకి అందించాలని సూచించారు. చెత్తను శాస్త్రీయంగా వర్గీకరించడం వల్ల గ్రామ పరిశుభ్రత మెరుగుపడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని తెలిపారు.అలాగే ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, మొక్కల సంరక్షణ, పన్నుల వసూళ్లు, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు.బహిరంగ మలవిసర్జనను పూర్తిగా నిర్మూలించి ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైన వారికి స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా మరుగుదొడ్ల మంజూరుకు చర్యలు చేపడతామని చెప్పారు. గ్రామ ప్రజలు డంపింగ్ యార్డ్‌ను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు తడి, పొడి చెత్తను వేరు చేసి రీసైక్లింగ్ ప్రక్రియకు సహకరించాలని కోరారు. గ్రామ నర్సరీలు, వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వీధి దీపాలు, శానిటేషన్ వ్యవస్థలను మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

సర్పంచ్ అవినాష్ కుమార్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, బొడ్మట్‌పల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అలాగే "మన పిల్లలు మన పాఠశాలలోనే చదవాలి" అనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజలు తోడ్పడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో తులసిరాం, ఉపసర్పంచ్ మాధవి నాగభూషణం, పంచాయతీ కార్యదర్శి రాందాస్ చౌహాన్, వార్డు సభ్యులు లక్ష్మీ, రవిశంకర్, కృష్ణవేణి, నర్సింలు,ఎండి కరీం,బాగమ్మ పెంటయ్య, వ్యవసాయ శాఖ ఏఈఓ మహేష్, ఉపాధ్యాయులు సంధ్య, అశోక్, ఐకేపీ దుర్గయ్య, ఈజీఎస్ బీరప్ప, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, ఆరోగ్య శాఖ సిబ్బంది, వీఓ లీడర్లు, రిటైర్డ్ టీచర్లు రాందాస్ సార్, నరసప్ప సార్, ధనంజయ పట్లోళ్ల, రాజు సార్,అందోల్ కిష్టయ్య, బాలయ్య, కంకర కృష్ణ, అనంత్ గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# రైతులు సమగ్ర వ్యవసాయ విధానాన్ని అలవర్చుకోవాలి

### వంట మార్పిడి చేపట్టాలని రైతులకు ఏడీఏ వాణి సూచన

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 8 : ఎల్ నినో ప్రభావంతో అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు ఎదురవుతున్న నేపథ్యంలో రైతాంగం సమగ్ర వ్యవసాయ విధానాన్ని అలవర్చుకోవాలని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ వ్యవసాయ శాఖ ఏడీఏ వాణి సూచించారు. హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ క్లస్టర్ గ్రామాల పరిధిలో సమగ్ర వ్యవసాయ క్లస్టర్ కార్యక్రమంలో భాగంగా మీర్జాపూర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా రైతులు తప్పనిసరిగా పంట మార్పిడి చేపట్టాలని, ఒకే పంటపై ఆధారపడకుండా పప్పుధాన్యాలు, కూరగాయల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. డీపీఎం వాసుదేవ్ మాట్లాడుతూ ఐఎఫ్‌సీ గ్రామాల్లో రైతులకు వివిధ సేవలు అందించేందుకు పల్లె మహిళా జీవనోపాధుల కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు, సేంద్రియ ఎరువులు తదితర అవసరమైన సామగ్రి అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఏపీఎం తిరుపతి మాట్లాడుతూ భూసార అభివృద్ధి, చెరువుల పూడికతీత పనులకు చర్యలు చేపట్టామని, అలాగే వ్యవసాయ ఉత్పత్తుల విలువ వృద్ధి కోసం ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు దిశగా రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.వాసన్ ఎన్జీవో ప్రతినిధి అనిల్ మాట్లాడుతూ క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా మీర్జాపూర్ క్లస్టర్‌పై సమగ్ర నివేదిక రూపొందించామని, దానికి అనుగుణంగా ప్రభుత్వ శాఖలు, ఇతర సంస్థల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. వ్యవసాయ అధికారి పూజ మాట్లాడుతూ పంట మార్పిడి కార్యక్రమంలో రైతులందరూ భాగస్వాములు కావాలని, ఇందుకు వ్యవసాయ శాఖ నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్జాపూర్ సర్పంచ్ సంపత్ కుమార్, బల్లునాయక్ తండా సర్పంచ్ జవహర్, సీసీ బిక్షపతి, ఏఈవో సంగీత, ఉపసర్పంచ్ ఉస్వర్ణకుమార్, మౌనిక, వీవో అధ్యక్షులు వాణి, భారతి, శారద, వీవోఏలు సుదర్శన్, సునీత, నిర్మలతో పాటు మహిళలు, రైతులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల 10 డిమాండ్లతో ప్రజావాణిలో వినతిపత్రం

బెల్లంపల్లి జూన్ 8 విజన్ ఆంధ్ర : ఆటో కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బిఆర్‌టీయూ) ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారన్న ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ హబీబ్ పాషా నేతృత్వంలో స్పెషల్ ఆఫీసర్ (గ్రీవెన్స్ ఇన్‌చార్జ్), ఎంపీడీవోకు 10 ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.

ఈ సందర్భంగా హబీబ్ పాషా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఆటో కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి రూ.12 వేల ఆర్థిక సాయం అందించడంతో పాటు గత ప్రభుత్వ హయాంలో అమలులో ఉన్న రూ.5 లక్షల ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఆటో బంధు పథకం అమలు చేసి ఆర్థిక భరోసా కల్పించాలని, ప్రతి మండల కేంద్రంలో ఆటో భవనం నిర్మించాలని కోరారు.

ప్రైవేట్ ఫైనాన్సర్ల వేధింపులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని, సింగరేణి, ఆర్టీసీ ఉద్యోగులకు ఉన్న తరహాలో ఆటో



కార్మికులకు కూడా అధిక బీమా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పెరిగిన డీజిల్, సీఎన్‌జీ ధరలను నియంత్రించడంతో పాటు ఆటో డ్రైవర్లకు సబ్సిడీ అందించాలని కోరారు. ఓలా, ఉబర్, రాపిడో వంటి యాప్ ఆధారిత సేవల వల్ల సంప్రదాయ ఆటో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

వినతిపత్రాన్ని స్వీకరించిన అధికారులు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌టీయూ నాయకులు రత్నం శ్రీనివాస్, బండి చందు, రఫీ ఖాన్, పుప్పాల శ్రీకాంత్‌తో పాటు పెద్ద సంఖ్యలో ఆటో కార్మికులు పాల్గొన్నారు.



# పట్ట పగలే మాయమవుతున్న మట్టి

## - యథేచ్ఛగా అక్రమంగా మట్టి తరలింపు

చారకొండ,జూన్ 8(విజన్ ఆంధ్ర) మండలంలోని జూపల్లి శివారులో చింతచెరువు నుండి అక్రమంగా నల్లమట్టిని తవ్వి టిప్పర్ల ద్వారా ఇటుకల తయారీకి తరలిస్తు న్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.గత రెండు రోజులుగా రాత్రి వేళల్లో అక్రమంగా మట్టి తరలిస్తున్నారు.సమీప రైతులు గమనించి అక్రమమ మట్టి తరలింపు పై వంద నెంబర్ కు డయల్ చేశారు. సోమవారం ఏకంగా పట్టపగలే జెసిబి,టిప్పర్ల ద్వారా ఇటుకల తయారీకి మట్టిని తరలిస్తున్నారు. రైతులు గ్రామస్తులు మట్టిని తరలించవద్దని అడ్డుకొని ఆందోళన చేశారు.రైతులు చారకొండ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని అక్రమంగా మట్టి తరలింపును నిలిపివేశారు.అనుమతులు ఉంటేనే మట్టిని తరలించాలని ఇక్కడి నుండి వాహనాలను పోలీసులు పంపించారు. సందర్భంగా రైతులు చెరువులో మట్టి తవ్వడం వల్ల పొలాలకు ముప్పు ఉంటుందని,చెరువులో అధిక లోతులో తవ్వకాలు జరపడం వల్ల సమీపంలోని వ్యవసాయ భూములు కోతకు గురయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అక్రమ తవ్వకాలపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని,బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మూడు బ్రాంచ్లకు మొత్తం సీట్లు భర్తీ

### - కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్

గద్వాల జూన్ 08 (విజన్ ఆంధ్ర బ్యూరో) గద్వాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల 2026–27 విద్యా సంవత్సరానికి గాను పాలీసెట్ సీట్ల కేటాయింపు జరిగిందని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్ తెలిపారు. సిఎస్సి 62,సిపిఎస్ 58,ఈసీఈ 60 సీట్లు పొందిన విద్యార్థులు ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్ట్ చేసి జూన్ 9వ తేదీ లోపు ఒరిజినల్ సర్టిఫికెట్లతో తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు రేపటి నుంచి అనగా 9వ తేదీ నుంచి తరగతులు ప్రారంభం అవుతాయని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## - మల్దకల్ మండల విద్యాధికారి

మల్దకల్, జూన్ 08 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఎంఆర్ సి. (సమావేశాల కార్యాలయం) ప్రాంగణంలో మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, నూతన విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని ఎంఈఓ. తెలిపారు.

ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి అనేక రకాల వసతులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు (యూనిఫాంలు), పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని ఉచితంగా అందిస్తోందని గుర్తుచేశారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన అందుతుందని వివరించారు. తల్లిదండ్రులందరూ ప్రైవేట్ పాఠశాలల



వైపు వెళ్లకుండా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ' ఎంఆర్ సి. సిబంది విజయ్, వెంకటేష్ , పరమన్న, పద్మ, నర్సమ్మ, సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న చెలిమి ఫౌండేషన్

## - చెలిమి ఫౌండేషన్ 87వ సహాయ కార్యక్రమం

## - బాధితుడికి రూ. 40,000 ఆర్థిక సహాయం

గజ్వేల్, 08 జూన్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కోమటిబండ గ్రామానికి చెందిన, ప్రస్తుతం గజ్వేల్ పట్టణంలో నివాసముంటున్న బైక్ మెకానిక్ తూం దేవేందర్ వైద్య ఖర్చుల నిమిత్తం "చెలిమి ఫౌండేషన్" మరియు వారి మిత్రుల బృందం అండగా నిలిచి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. దేవేందర్ వృత్తిరీత్యా బైక్ మెకానిక్ గా జీవనం సాగిస్తున్నారు. గతంలో ఆయనకు గుండె శస్త్రచికిత్స (హార్ట్ సర్జరీ) జరగడంతో నిరంతరం మందులు వాడుతున్నారు. అయితే, ఇటీవల ఆయన ఆరోగ్యం మళ్లీ క్షీణించడంతో పాటు మెదడులో రక్తం గడ్డకట్టడం (బ్లడ్ క్లాట్) జరిగింది. దీంతో మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు ఆయన్ను సికింద్రాబాద్లోని యశోద ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం అక్కడ ఆయన చికిత్స పొందుతున్నారు. ఈ చికిత్సకు పెద్ద మొత్తంలో ఖర్చవుతుండటం, దేవేందర్ కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండటంతో ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో పడింది. ఈ విషయంపై సమాచారం అందుకున్న "చెలిమి ఫౌండేషన్" వెంటనే స్పందించింది. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు చెలిమి ఫౌండేషన్ తరపున రూ. 15,000 ఆర్థిక సహాయాన్ని



ప్రకటించారు. దీనికి తోడు చెలిమి ఫౌండేషన్ మిత్రులు ప్రత్యేకంగా స్పందించి, తమ వంతుగా మరో రూ. 25,000 విరాళాలను సేకరించారు. మొత్తంగా సేకరించిన రూ. 40,000 ఆర్థిక సహాయాన్ని ఫౌండేషన్ ప్రతినిధులు దేవేందర్ కుటుంబ సభ్యులను నేరుగా కలిసి, వారిని పరామర్శించి అందజేశారు. ఈ కార్యక్రమంలో చెలిమి ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు గుంటుకు శ్రీనివాస్, యాట ఆంజనేయులు,పెద్దూరి శ్రీనివాస్, టెంటు మెతుకు నర్సింలు, చేపూరి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసును ఛేదించిన మక్తల్ పోలీసులు

## - ముగ్గురు నిందితుల అరెస్ట్: నారాయణపేట డీఎస్పీ నల్లపు లింగయ్య

మక్తల్, జూన్ 8 ( విజన్ ఆంధ్ర ) : నారాయణపేట జిల్లా మక్తల్ పోలీస్ స్టేషన్లో నమోదైన హత్య కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు నారాయణపేట డీఎస్పీ నల్లపు లింగయ్య ప్రెస్మీట్లో వెల్లడించారు.

తేదీ 03.06.2026న సాయంత్రం సుమారు 5.30 గంటల సమయంలో మరికల్ మండల కేంద్రానికి చెందిన బోడి రాజు (44)ను నిందితులు అల్లెం నాగరాజు, సిరిగిరి భాను ప్రకాష్, ఆనంపల్లి భాస్కర్లు ముందస్తు పథకం ప్రకారం తమ వెంట తీసుకెళ్లారు.

మృతుడు బోడి రాజు పేరుపై సుమారు రూ.50 లక్షల విలువైన జీవిత బీమా (ఇన్సూరెన్స్) పాలసీ ఉండటంతో, ఆ డబ్బును పొందాలనే ఉద్దేశంతో నిందితులు కుట్ర పన్నినట్లు విచారణలో వెల్లడైంది. పథకం ప్రకారం మృతుడికి అధికంగా మద్యం తాగించి సోమన్పల్లి గ్రామ శివారులోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి, అక్కడ కట్టెలు మరియు రాళ్లతో దాడి చేసి హత్య చేశారు.

అనంతరం ఘటనను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నంలో భాగంగా గాయపడిన బోడి రాజును భాను ప్రకాష్కు చెందిన కారులో హైదరాబాద్లోని ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.

తదుపరి నిందితులు మృతుడి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి, దండు చౌరస్తా సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగిందని, చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినప్పటికీ మరణించినట్లు తప్పుడు సమాచారం అందించారు. ఈ మేరకు తేదీ 04.06.2026న మృతుడి కుటుంబ సభ్యులు మక్తల్ పోలీస్ స్టేషన్లో రోడ్డు ప్రమాద మరణంగా ఫిర్యాదు చేశారు.

దర్యాప్తులో భాగంగా మక్తల్ ఎస్సై రాజు వాహనదారుడైన సిరిగిరి భాను ప్రకాష్ను అదుపులోకి తీసుకుని విచారించగా, దండు చౌరస్తా వద్ద ఎటువంటి రోడ్డు ప్రమాదం జరగలేదని తేలింది. దీంతో నిందితులను లోతుగా విచారించగా హత్య కుట్ర వెలుగులోకి వచ్చింది.

దర్యాప్తులో భాగంగా అట్టి కారు డ్రైవర్ భాను ప్రకాష్ ను పోలీసులు తమదైన శైలిలో విచారించగా హత్య చేసింది తామే అని అంగీకరించడం జరిగింది. వారి నుండి స్వాధీనం చేసుకున్న వస్తువులు:

ఒక కియా సోనెట్ కారు నెం.టీ ఎస్ 08 హెచ్ జి 5543

ఆయుధంగా ఉపయోగించిన రాయి మరియు కట్టె

నిందితుల వివరాలు

ఏ 1:అల్లెం నాగరాజు గా/శ్రీ హన్మి రెడ్డి, వయస్సు: 33 సంవత్సరాలు, కులం: లింగాయత్, వ్యాపారం/మొబైల్ టెక్నీషియన్, జక్లేర్ గ్రామం, మక్తల్ మండలం, నారాయణపేట జిల్లా.

ఏ 2:భాను ప్రకాష్ తండ్రి చంద్రకాంత్, వయస్సు: 26 సంవత్సరాలు, కులం: ఫట్కర్, వ్యాపారం/హౌస్ వైరింగ్,గుడిగండ్ల గ్రామం, మక్తల్ మండలం, నారాయణపేట జిల్లా

ఏ 3:ఆనంపల్లి భాస్కర్ తండ్రి ఆనంపల్లి రాములు, వయస్సు 30 సంవత్సరాలు, కులం: ముదిరాజ్, కార్ డ్రైవర్, ఆనంపల్లి వీధి మక్తల్ పట్టణం ఉ మండలం, నారాయణపేట జిల్లా.

మరణించినవారు: బోడి రాజు తండ్రి బోడి వెంకట్రాములు, వయస్సు: 44 సంవత్సరాలు, కులం: ముదిరాజ్, రైతు/వ్యాపార, మరికల్ పట్టణం మరియు మండలం ఈ కేసులో అల్లెం నాగరాజు (33), సిరిగిరి భాను ప్రకాష్ (26), ఆనంపల్లి భాస్కర్ (30)లను అరెస్ట్ చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరుస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు.

కేసును వేగంగా ఛేదించి వాస్తవాలను వెలికితీసిన మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్సై రాజు, ఏ ఎస్సై శంకరయ్య కానిస్టేబుల్ అశోక్, నరేష్, శ్రీకాంత్ మరియు దర్యాప్తు బృందంలోని పోలీసు అధికారులను, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.



# జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ నూతన చైర్మన్ గా డా. మణికంఠ గౌడ్

మక్తల్, జూన్ 8 ( విజన్ ఆంధ్ర ) : తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లారెడ్డి బి. విజయ కాంతారావు ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ నూతన చైర్మన్ గా డాక్టర్ మణికంఠ గౌడ్ ను ఈనెల 8న ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు. జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ చైర్మన్ గా ఎన్నుకోబడిన డాక్టర్ మణికంఠ గౌడ్ ను బి. గోపాలం శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్గా బాధ్యత ఇచ్చినందుకు రాష్ట్ర బాధ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ, గ్రామీణ ప్రాంతంలోని స్టామినా కలిగిన క్రీడా ఆణిముత్యాలను వెలికి తీసి రాష్ట్ర ,జాతీయస్థాయి సైక్లింగ్ క్రీడలకు పంపుటకు కృషి చేస్తానని అలాగే ఈనెల 13న మన మక్తల్ పట్టణంలో జరుగు అస్మిత ఖేలో ఇండియా ఉమెన్స్ సైకిలింగ్ సిటీ లీగ్ పోటీలకు నా వంతు సహకారం అందించి, రాష్ట్రస్థాయి క్రీడలు విజయవంతం కావడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జి. శివకుమార్, రామన్ గౌడ్, బాల్రెడ్డి , ప్రవీణ్, రామకృష్ణ, ఉమేష్, నరసింహ పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల బలోపేతానికి అందరి సహకారం అవసరం

**- పురుమాండ్ల శ్రీనివాస రెడ్డి**

**మండల విద్యాధికారి**

**- పాఠ్యపుస్తకాల పంపిణీ**

**- విద్యార్థులకు సరిపడా అందిన పుస్తకాలు**

నంగునూరు మండలం జూన్ 8 విజన్ ఆంధ్ర ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలతో పాటు డిజిటల్ తరగతులతో నాణ్యమైన విద్య అందుతుంది. ఈ విషయాలను తల్లిదండ్రులకు అర్థమయ్యేలా వివరించి విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి పురుమాండ్ల శ్రీనివాస రెడ్డి సూచించారు. సోమవారం మండల పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు సరిపడే పాఠ్యపుస్తకములను మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి పంపిణీ చేశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పాఠ్యపుస్తకాలను తీసుకుని తమ పాఠశాలలకు తీసుకు వెళ్లారు. ఈ సందర్భంగా ఎంఈఓ పురుమాండ్ల శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి ఉచిత పాఠ్య పుస్తకాలు అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో విద్యార్థుల సంఖ్యను గత సంవత్సరం కంటే పది శాతం పెంచాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు.

తల్లిదండ్రులు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు అందరూ సహకరించి ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు టి.కనకయ్య, దాసరి సుధాకర్, మదాసి రమేశ్, నాగార్జున రెడ్డి, ఉపాధ్యాయులు సత్యనారాయణ కత్తుల లక్ష్మారెడ్డి, దుబ్బుడు రవీందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, సోముల లింగం, రాజు, దర్శనాల రాజ్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, చిప్ప దత్తాద్రి, రఫీక్, దేవులపల్లి నర్సింలు, ఏల రాజిరెడ్డి, మన్మోహన్ రెడ్డి, గండె రాజమౌళి,

ఎంఐఎస్ కోఆర్డినేటర్ రజిత, సీఆర్పీలు దాసరి పెంటయ్య, మోహన్ బాబు, రేణుక ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# వర్షాకాలం ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

## - ప్రతి ఇంటి ముందు ఇంకుడు గుంత నిర్మించుకోవాలి

విపనగండ్ల, జూన్ 8 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమం 99 రోజులు ప్రణాళిక ముగింపు సందర్భంగా మండలంలోని గోపాల్ దిన్నె గ్రామంలో రైతు వేదిక దగ్గర స్పెషల్ గ్రామ సభ సర్పంచ్ దొడ్డ కవిత అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ గ్రామసభకు ముఖ్య అతిథిగా స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో శ్రీనివాస్ రావు హాజరై మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన సందర్భంగా ఇంటి పరిసర ప్రాంతాలలో చెత్తాచెదారం లేకుండా శుభ్రంగా ఉంచాలని, చెత్తను నాలుగు రకాలుగా విడదీసి ఇంటి వద్దకు వచ్చే డాక్టర్లకు డాక్టర్లలో వేయాలని ఆయన కోరారు అలాగే ఈ వర్షాకాలంలో డాక్టర్లు చెప్పే సలహాలు సూచనలు చూచా తప్పకుండా పాటించాలని ఆయన కోరారు మురుకు నీరు ఇంటి దగ్గరలో నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వర్షాకాలంలో ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకునే విధంగా అధికారులు డాక్టర్లు చెప్పే సూచనలను విధిగా పాటించాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు ప్రజలకు కల్పిస్తుంది వాటిని సద్వినిగం చేసుకోవాలని కోరారు. వానాకాలంలో కరెంటు స్తంభాలకు దూరంగా ఉండాలని, వర్షం వస్తే ఇల్లు కూలిపోయే అవకాశం ఉంటే ప్రభుత్వానికి తెలియచేయాలని, వివిధ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా దొడ్డ కవిత మాట్లాడుతూ ప్రతి ఇంటిదగ్గర ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని, మురుక్కు నీరు రోడ్ల వైపు వెళ్లకుండా చూడాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన పింఛన్లు ఇతర సంక్షేమ పథకాలు వెంటనే ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ గ్రామసభలో గ్రామ ఉప సర్పంచ్ వెంకటయ్య, గ్రామ కార్యదర్శి కర్ణాకర్, ఖంఠ వెంకట్ రెడ్డి, లైన్మెన్ నరేష్, హెచ్ఎం శ్రీనివాసులు, ఏఈఓ నరేష్, వస్త్రంఘ గంగాధర్, జఎ కాశీనాథం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి,వార్డ్ మెంబర్స్ కురుమయ్య, నరేష్, లలితమ్మ, చంద్రయ్య , మహిళా సంఘ సభ్యులు, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, గ్రామ రైతులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు--2026

**- అమలుకు ప్రజల సహకారం అత్యంత కీలకం**



గద్వాల జూన్ 08 ( విజన్ ఆంధ్ర బ్యూరో) పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్య భద్రత కోసం ఘన వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణను ప్రతి ఒక్కరూ పాటించాలని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సహాయ పర్యావరణ శాస్త్రవేత్త జి. విద్యుల్లత అన్నారు. 99 రోజులు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గద్వాల ప్రాక్టీసింగ్ స్కూల్లో సోమవారం ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు-- 2026 పై అవగాహన వర్క్షాప్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు--2026 యొక్క ముఖ్యాంశాలను వివరించారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్య సంరక్షణ మరియు పరిశుభ్రమైన పట్టణాల నిర్మాణానికి వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ అత్యంత అవసరమని ఆమె పేర్కొన్నారు. ఇంటివద్దనే తడి,పొడి ప్రమాదకర వ్యర్థాలను వేర్వేరుగా సేకరించడం ద్వారా వ్యర్థాల పరిమాణాన్ని తగ్గించడంతో పాటు రీసైక్లింగ్, కంపోస్టింగ్ ప్రక్రియలను సమర్థవంతంగా అమలు చేయవచ్చని తెలిపారు. ప్రతి పౌరుడు వ్యర్థాల నిర్వహణలో తన బాధ్యతను గుర్తించి నియమాలను పాటించినప్పుడే పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సాధించగల మన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు-- 2026 ప్రకారం స్థానిక సంస్థలు, స్వయం సహాయక సంఘాలు, పారిశుధ్య సిబ్బంది, ప్రజలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఆమె వివరించారు. వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పారవేయకుండా, మూలం వద్దనే వేరు చేసి శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించాలని సూచించారు. ఈ వర్క్షాప్లో పర్యావరణ ఇంజనీర్, స్వయం సహాయక సంఘాల సభ్యులు, కౌన్సిలర్లు, వార్డు సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# యాదాల సీతమ్మ మృతి తీరని లోటు

## చర్ల సీపీఐ ఘన నివాళి



చర్ల, జూన్ 8 (విజన్ ఆంధ్ర): మండలంలోని నాయక కాలనీ సాధనలో కీలక పాత్ర పోషించిన సీపీఐ సీనియర్ నాయకురాలు మహిళా సంఘం సీనియర్ బాధ్యులు కామ్రేడ్ యాదాల సీతమ్మ అకాల మృతి చెందారు, ఆమె మృతి పట్ల సీపీఐ జిల్లా, చర్ల మండల నాయకత్వం తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది,

నాయక కాలనీలోని ఆమె నివాసంలో భౌతిక కాయాన్ని సీపీఐ నాయకులు సందర్శించి, పార్టీ ఎర్రజెండాను కప్పి ఘన నివాళులు అర్పించారు,

పోరాటాలలో ముందున్న నేత

ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ, మండల సహాయ కార్యదర్శులు కోటి ముత్యాలరావు, చల్లా లక్ష్మీనారాయణ, మహిళా సంఘం కార్యదర్శి కాకర్ల అనసూయ, జగన్నాథ చినముత్యాలు తదితరులు మాట్లాడుతూ యాదాల సీతమ్మ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు,నాయక్ కాలనీ సాధన కోసం యాదాల సీతమ్మ చేసిన పోరాటం, పోషించిన పాత్ర అత్యంత కీలకమైనదనిఅని పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపులోనూ, ప్రజా ఉద్యమాల్లోనూ ఆమె ఎల్లప్పుడూ ముందుండేవారు అని సమాజాభివృద్ధి కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయం, ఎప్పటికీ మరువలేనివి అని సీపీఐ నాయకత్వం కొనియాడింది,అనంతరం వారు యాదాల సీతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు,

ఈ కార్యక్రమంలో నాయక కాలనీ గ్రామస్తులు, సీపీఐ స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు మహిళా సంఘం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధే 'ప్రజా పాలన ప్రగతి పథం' లక్ష్యం

## ఆత్మ కమిటీ చైర్మన్ ఇందుల గోపాల బుచ్చిబాబు

చర్ల, జూన్ 8 (విజన్ ఆంధ్ర): చర్ల మండలం కలివేరు గ్రామంలో సోమవారం 'ప్రజా పాలన ప్రగతి పథం'లో భాగంగా 10 రోజుల గ్రామ సభల కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఆత్మ కమిటీ చైర్మన్ ఇందుల గోపాల బుచ్చిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు,?ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీరు, విద్యుత్తు, పచ్చదనం, పరిశుభ్రత, ఆరోగ్యం మరియు ఇందిరమ్మ ఇళ్ల వంటి ప్రాథమిక వసతులపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించడమే ఈ గ్రామ సభల ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామస్తులంతా అప్రమత్తంగా ఉండాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటూ మురికినీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు.

**ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం**

మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ వారానికి రెండు రోజులు 'డ్రైడే'గా పాటించాలని చైర్మన్ పిలుపునిచ్చారు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, తాగునీటిని తప్పనిసరిగా మరగబెట్టి, చల్లార్చి తాగాలని ఆరోగ్య సూత్రాలను వివరించారు, గ్రామాల్లో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే స్థానికంగా అందుబాటులో ఉండే ప్రభుత్వ ఉద్యోగులను సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

**రైతులకు సర్కార్ అండ**

వ్యవసాయం మరియు రైతుల సంక్షేమం గురించి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కేటాయించిన రూ.500 బోనస్ మరియు విత్తనాల పంపిణీని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు, సకాలంలో విత్తనాలు అందించి, పెట్టుబడి సాయంతో పాటు బోనస్ కల్పిస్తూ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.

?ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలి



## - తాసిల్దార్ ఖాజా మైనుద్దీన్

వీపనగండ్ల, జూన్ 8 విజన్ ఆంధ్ర : గ్రామ అభివృద్ధి కోసం ప్రజలందరు కృషి చేయాలని వీపనగండ్ల తాసిల్దార్ ఖాజా మైనదిన్ అన్నారు. మండల పరిధిలోని తూముకుంట గ్రామంలో గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక గ్రామసభ సర్పంచ్ రామన్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. గ్రామ సభలో వ్యవసాయం, పారిశుద్ధ్యం డ్రైనేజీ, బాల కార్మికుల, మహిళల రక్షణ, సర్ సమగ్ర సవరణ , బడిబాట తలపై పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ,గ్రామ సర్పంచ్ మాట్లాడు గ్రామ అభివృద్ధి కోసం ప్రజలందరూ సహకరించాలని, అందరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాంబాబు గ్రామ పంచాయతీ కార్యదర్శి కాలిక్ వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

ఫోటో మాట్లాడుతున్న తాసిల్దార్

రెండో వార్త

చేతి పంపు కు మరమ్మతులు

విజన్ ఆంధ్ర జూన్ 8 వీపనగండ్ల. మండల కేంద్రమైన వీపనగండ్లలో రంగయ్య గారి మైసమ్మ దగ్గర చేతి పంపు చెడిపోవడంతో భక్తులు, గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. ఈ విషయంపై గ్రామస్తులు భక్తులు గ్రామ సర్పంచ్ మీసాల పార్వతమ్మ దృష్టికి తీసుకెళ్లలేదా స్పందించి చేతి పంపును గ్రామపంచాయతీ సిబ్బందితో మరమ్మతులు చేపట్టి త్రాగునీటి సమస్య తీర్చి భక్తులకు, గ్రామస్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడంపై ప్రజలు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు

# వైద్యుల నిర్లక్ష్యం వల్ల ఇందిర మృతి బాధాకరం

**- కారకులపై కఠిన చర్యలు తీసుకోని, కుటుంబానికి న్యాయం చేయాలి**

**- తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు గొంగళ్ల రంజిత్ కుమార్**




గద్వాల జూన్ 08 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా నీట్ పరీక్షకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థిని ఇందు కడుపునొప్పితో శనివారం రోజు రాత్రి జిల్లా ప్రభుత్వాసుపత్రికి వస్తే వైద్యులు సరైన వైద్యం అందించకుండా వారి నిర్లక్ష్యం కారణంగా నిండు ప్రాణం బలి ఇవ్వడం దారుణమని, జిల్లాలో ప్రభుత్వాసుపత్రికి రావాలంటేనే పేదలు భయపడే పరిస్థితికి తీసుకొచ్చారని ఈ రోజు విలేకరుల సమావేశం లో తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్లు బయట ప్రైవేట్ క్లినిక్ లు నిర్వహిస్తూ విధుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని, అలాగే అరకొర వసతులతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాత్రివేళలో ఆపద సమయాల్లో ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే పట్టించుకునే నాధుడే లేదని మండిపడ్డారు.ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించాల్సిన కనీస పరీక్షలు నిర్వహించడం లేదని కొన్ని యంత్రాలు ఉన్నా పని చేయడం లేదని దీనిపై కలెక్టర్ వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకొని పేదలకు సరైన వైద్యం అందేలా చూడాలని కోరారు.

విద్యార్థిని ఇందు మరణానికి కారణమైన వైద్యులపై చర్యలు తీసుకోవడమే గాక సరైనటువంటి వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు.స్థానిక ఎమ్మెల్యే వైద్య సదుపాయాలపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రికి వెళ్లాలంటే పేద వర్గాలకు భయమేస్తున్న పరిస్థితి తీసుకొచ్చారని విమర్శించారు. మొన్నటికి మొన్న హైదరాబాదులో పసిపాపకు ఇంజక్షన్ చేసి ఇన్ఫెక్షన్ అయితే చేయి తీసేసారని, షాద్ నగర్ లో ఆపరేషన్ చేస్తే దూది ని కడుపు లోనే పెట్టి ఆపరేషన్ చేశారని దీన్ని బట్టి చూస్తే రాష్ట్రంలో పేద ప్రజల వైద్యం పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణు,చిన్న రాముడు, మల్లకల్, అడవి ఆంజనేయులు,వెంకటేష్ గౌర్ల తిమ్మప్ప,కార్తీక్,గోపాల్,వీరేష్ దొడ్డన్న తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి



నిజామాబాద్ జూన్ 08:(విజన్ ఆంధ్ర ): మోపాల్ మండలం గుడి తండాలో జరుగుతున్న గ్రామ సభలో బందోబస్తు నిర్వహిస్తున్న మోపాల్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ గంగాధర్(55) గుండెపోటుతో మృతి చెందాడు. సోమవారం గుడి తండాలో గ్రామసభ నిర్వహిస్తున్న సమయంలో హెడ్ కానిస్టేబుల్ గంగాధర్ ఛాతి నొప్పితో విలవిలలాడుతూ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. దీంతో అక్కడ ఉన్న పోలీసులు హుటా హుటిన జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా. అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. విధి నిర్వహణలో అప్పటివరకు తమతో ఉన్న హెడ్ కానిస్టేబుల్ గంగాధర్ మృతి చెందడం పోలీసులను షాక్ కు గురి చేసింది. మృతుడు గంగాధర్ జిల్లా కేంద్రంలోని నాల్కల్ రోడ్ లో నివాసం ఉంటున్నాడు. రెండు సంవత్సరాల క్రితం డిచ్పల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అతని కుమారుడు మరణించాడు. ఆ కుటుంబం ఇప్పుడిప్పుడే కోరుకుంటున్నా సమయంలో కుటుంబ పెద్దాయన గంగాధర్ మరణించడం తీవ్ర విషాదం నెలకొంది. విధి నిర్వహణలో హుషారుగా ఉండే గంగాధర్ ఆరోగ్య రక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తూ యోగ కసరత్తులు చేసే గంగాధర్ కు గుండెపోటు రావడంతో తోటి కానిస్టేబుళ్లు కన్నీటి పర్యంతమయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసు ఉన్నత అధికారులు జీజీహెచ్ లో గంగాధర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. గంగాధర్ సోదరుడు సైతం పోలీస్ శాఖలో పనిచేస్తున్నట్లు తెలిసింది.

# ఘనంగా ముగిసిన విశ్వహిత బాలవికాస్ సమ్మర్ క్యాంపు ముగింపు వేడుకలు



ఒంటిమిట్ట, జూన్ 8 (విజన్ ఆంధ్ర) గ్రామీణ ప్రాంత చిన్నారుల్లో భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం, నైతిక విలువలు మరియు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించాలని మహోన్నత సంకల్పంతో నిర్వహించిన విశ్వహిత బాల వికాస్ సమ్మర్ క్యాంపు 2026 ముగింపు వేడుకలు ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం లో అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ డా,, కుప్పు విశ్వనాథ శర్మ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు ఆధునిక విద్యతోపాటు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు మరియు నైతిక విలువలను పిల్లలకు బోధించడం నేటి సమాజంలో అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు చిన్నతనం నుండి క్రమశిక్షణ, వినయం, దేశభక్తి, గురుభక్తి, తల్లిదండ్రుల పట్ల గౌరవాన్ని అలవర్చుకుంటేనే భావి భారతదేశం బలపడుతుందని ఆయన అన్నారు. మే ఒకటి నుండి 30 వరకు నెల రోజులు పాటు సాగిన ఈ శిక్షణ శిబిరంలో శ్లోకాలు, భగవద్గీత, సనాతన ధర్మం, దేశభక్తి, వ్యక్తిత్వ వికాసం, కోలాటం, తదితర అంశాలపై చిన్నారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు అనంతరం రాష్ట్రీయ స్వయం సేవ సంఘం ఒంటిమిట్ట ఖండ సహా కార్యవాహక కార్యదర్శి మామిడి వెంకటరమణారెడ్డి భగవద్గీత పుస్తకాలను పిల్లలకు ఉచితంగా అందజేశారు సమ్మర్ క్యాంపులో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు జ్ఞాపికలు, సర్టిఫికెట్ లో ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో శ్రీహరి రామకృష్ణ, భోగ వెంకటసుబ్బయ్య, కొత్త నరసయ్య, రూప కృష్ణ, భీమిశెట్టి చిన్న వెంకటసుబ్బయ్య, కాటా బత్తిన వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

## బోనకల్ ఎస్ఐ పొదిలి వెంకన్న బదిలీ

### - బోనకల్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన మాచినేని రవి




బోనకల్, జూన్ 8: (విజన్ ఆంధ్ర) : బోనకల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ పొదిల వెంకన్న బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నూతన ఎస్ఐగా మాచినేని రవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గత కొంతకాలంగా బోనకల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేసిన పొదిల వెంకన్న తన సేవల ద్వారా ప్రజలకు చేరువై, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించారు. ఆయన బదిలీ నేపథ్యంలో స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ అభినందనలు తెలిపారు. ఇదిలా ఉండగా, నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన మాచినేని రవి సోమవారం బోనకల్ పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, చట్టపరమైన సేవలను సమర్థవంతంగా అందిస్తానని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరమని, ప్రతి ఒక్కరూ పోలీసు శాఖతో సమన్వయం కలిగి ఉండాలని కోరారు. నూతన ఎస్ఐకి స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాల ముద్దు ప్రైవేట్ పాఠశాల వద్దు



గోపాల్ పేట జూన్ 08 (విజన్ ఆంధ్ర ):గోపాల్ పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు గ్రామ సర్పంచ్, గ్రామ యువకులు కలిసి బడి బాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంటింటికీ తిరిగి బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పించడానికి అవగాహన కల్పించడం జరిగింది. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యా సంవత్సరం జూతీవ జూతీఅ-ఖుతీఎ స్కూల్ మొదలు పెడుతున్న విషయం కూడా తల్లిదండ్రులకు తెలియజేస్తూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చదివించాలని ఉపాధ్యాయ బృందం కోరారు

## భూ ఆక్రమణలను అడ్డుకోవాలి

సిరికొండ , జూన్ 8 (విజన్ ఆంధ్ర) : సిరికొండ మండలం రావుట్ల గ్రామ పరిధిలో కొందరు గిరిజనులు ప్రభుత్వ భూమిని అటవీ భూమిని అక్రమంగా సభ్య చేసి సాగుకు వినియోగించుకుంటున్నారని దీనిని వెంటనే అడ్డుకోవాలని గ్రామానికి చెందిన గ్రామస్తులు సోమవారం ప్రజావాణికి తరలివచ్చారు కలెక్టరేట్ కార్యాలయం ప్రవేశం ముందు బయటంచారు గ్రామస్తులందరూ పెద్ద ఎత్తున తరలిరావడంతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు పై మండిపడ్డారు వెంటనే అధికారులు స్పందించి భూమి కబ్జాలను అరికట్టాలని పేర్కొన్నారు సన కార్యక్రమంలో గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు



# పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగారం బాధితురాలికి 5 లక్షల రూపాయల పరిహారం

**- నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోక్సో కేసులో కోర్టు తీర్పు**

**- నిందితుడు పస్పుల నందు దోషిగా నిర్ధారణ - 20 ఏళ్ల జైలు, 20 వేల రూపాయల జరిమానా**

**- బాధితురాలికి 5 లక్షల రూపాయల బాధిత పరిహారం చెల్లించాలని ఆదేశం**

**- కేసు దర్యాప్తు, విచారణలో కీలక పాత్ర పోషించిన బృందాన్ని ఎస్పీ అభినందన**

జడ్చర్ల / నవాబ్ పేట, జూన్ 8,(విజన్ ఆంధ్ర): మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి కోర్టు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది. మోతీఘన్‌పూర్ గ్రామం, బాలానగర్ మండలానికి చెందిన పస్పుల నందు 29 పై నమోదైన ఈ కేసు విచారణ పూర్తయింది. మహబూబ్‌నగర్‌లోని ప్రత్యేక పోక్సో అత్యాచార కేసుల విచారణ న్యాయస్థానం నిందితుడిని దోషిగా నిర్ధారించింది. ఈ కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 20 వేల రూపాయల జరిమానా విధిస్తూ జడ్జి తమన్ రాజరాజేశ్వరి తీర్పు ఇచ్చారు. అలాగే బాధితురాలికి 5 లక్షల రూపాయల బాధిత పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసి పటిష్టమైన సాక్ష్యాధారాలు సేకరించి న్యాయస్థానంలో నిరూపించడంలో ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.జాన్, మహబూబ్‌నగర్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గాంధీ నాయక్, ఎస్సై, కోర్టు లైజన్ అధికారులు బాలకృష్ణ ఏఎస్ఐ, కృష్ణయ్య పీసీ, శంకర్ పీసీ, సీడీఓ విజయ్ కుమార్ పీసీలు కీలక పాత్ర పోషించారు. వారిని జిల్లా ఎస్పీ డి.జానకి ఐపీఎస్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... మహిళలు చిన్నారులపై జరిగే నేరాల విషయంలో జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టంగా వ్యవహరిస్తుందని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేలా ప్రతి కేసును శాస్త్రీయ దర్యాప్తుతో ముందుకు తీసుకెళ్తామన్నారు. పోక్సో చట్టం కింద నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# నేరళ్లపల్లిలో ప్రభుత్వ భూమి పంపిణీ చేయాలని గ్రామస్తుల వినతి

**- అర్హులైన పేదలకు సర్వే నెంబర్ 42 భూమి కేటాయించాలని డిమాండ్**

**- నేరెళ్లపల్లి గ్రామ పంచాయతీకి గ్రామస్తులు, నాయకుల వినతి పత్రం**

**- సర్వే నెంబర్ 42లో 1 ఎకరం 20 గుంటల ప్రభుత్వ భూమి గుర్తింపు కోరిక**

**- దశాబ్దాలుగా సొంత స్థలం లేని పేద కుటుంబాలకు కేటాయించాలని విజ్ఞప్తి**

**- క్షేత్రస్థాయిలో సర్వే చేసి ప్రభుత్వ ఆస్తి కాపాడాలని డిమాండ్**

జడ్చర్ల / బాలానగర్, జూన్ 8,(విజన్ ఆంధ్ర): బాలానగర్ మండలం,నేరెళ్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గతంలో ప్రభుత్వం కేటాయించిన భూమిని వెలికితీసి అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయాలని కోరుతూ గ్రామస్తులు, నాయకులు గ్రామ పంచాయతీ అధికారులకు వినతి పత్రం అందజేశారు. గ్రామంలోని సర్వే నెంబర్ 42లో సుమారు 1 ఎకరం 20 గుంటల భూమి ప్రభుత్వ రికార్డుల్లో ఉందని వారు తెలిపారు. అయితే ఆ భూమి ప్రస్తుతం ఎక్కడ ఉంది, ఎవరి ఆధీనంలో ఉందనే దానిపై స్పష్టత లేదని వినతి పత్రంలో పేర్కొన్నారు. వెంటనే రెవెన్యూ, పంచాయతీ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఆ ప్రభుత్వ భూమిని గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా సొంత స్థలం లేక ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ఆ భూమిని కేటాయించడం ద్వారా వారికి న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా కాపాడటంతో పాటు, ఆ భూమి అర్హులైన పేదలకు దక్కేలా అధికారులు త్వరితగతిన స్పందించి తగిన సర్వే చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు.

# గ్రామ పంచాయతీ ప్లాట్లను మింగేస్తున్నారు గ్రామ యూవకులు

గోపాల్ పేట్ జూన్ 08 (విజన్ ఆంధ్ర ): గోపాల్పేట గ్రామపంచాయతీ కి చెందిన ప్లాట్లను కొందరు మింగేస్తున్నారని వాటి వివరణ సరిగ్గా ఇవ్వడంలేదని గ్రామానికి చెందిన కొందరు యువకులు జిల్లా కలెక్టర్ ఆదర్శ్‌కు వినతి పత్రం అందజేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్కు గ్రామానికి చెందిన కొందరు యువకులు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ.గోపాల్ పేట అయోధ్య నగర్ కాలనీ 2004 లో ఏర్పడింది. 414,415,416,417,418,419,420,421 సర్వే నంబర్స్ లో (12-09) పన్నెండు ఎకరాల తొమ్మిది గుంటలలో తేదీ 11/06/2004 నాడు ఆనాటి సర్పంచ్, గ్రామ పంచాయతీ తీర్మానం చేసి ప్లాన్ అప్రూవ్ చేశారు. అందులో మొత్తం 268 ప్లాట్లు అని పేర్కొన్నారు. అందులో కొన్ని ప్లాట్లు గ్రామ పంచాయతీకి ఇచ్చారు. కానీ ఆ ప్లాట్లు ఎక్కడున్నాయో, ఎన్ని ఉన్నాయో ఇప్పటికీ ఎవరికీ తెలియదు. దీనికి ఎవరు బాధ్యులు. అయితే ఆ వెంచర్ లో 933.33 గజాల స్థలంను పార్క్ స్థలంగా పేర్కొన్నారు. కానీ ఇటీవల ఆ పార్క్ స్థలాన్ని తప్పుడు బై నంబర్లు వేసి ఇతరులకు అమ్ముకున్నారని చర్చ జరుగుతుంది. ఇప్పటికే కొందరు ఈ ప్లాట్లను మింగేసినట్లు మండల



కేంద్రంలో చర్చ జరుగుతున్నది.అలాగే ఆ లే అవుట్ కు ఆనుకొని ఉన్న ఇతర సర్వే నంబర్లు మరియు జీరో స్థలాలకు కూడా బై నంబర్లు ఇచ్చి అమ్ముకుంటున్నారని చర్చ.ఇది చాలా దుర్మార్గమైన విషయం. దీనిపై నేను జిల్లా కలెక్టర్ గారిని, గౌరవ మీరా గారిని గ్రామ పరిస్థితులపై వివరించామని యువకులు తెలిపారు దీనిపై విచారణ జరిపి ప్లాట్లను మింగేసిన కారకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోమని యువకులు కోరారు

# గ్రామ పంచాయతీ సిబ్బందికి భద్రతా పరికరాల పంపిణీ

లి?బోథ్, జూన్ 8: (విజన్ ఆంధ్ర)లి గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో నిరంతరం శ్రమిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు సోమవారం భద్రత పరికరాలను పంపిణీ చేశారు. కార్మికుల ఆరోగ్యం, భద్రతలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా గ్లౌజులు, హ్యాండ్ వాష్ లను సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో బోథ్ గ్రామ సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ మహేందర్, ఎంపీడీఓ ఎల్. రమేష్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కవిత ల చేతుల మీదుగా కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో కార్మికుల పాత్రను వెలకట్టలేమని వారి నిరంతర శ్రమ తో పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయనీ అన్నారు. గ్రామం ఆరోగ్యంగా ఉండటానికి నిరంతరం శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం ఎంతో ముఖ్యమని భావించి ముందుకు వచ్చిన దాతలు బిట్లింగ్ ఉమా, గిరీష్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో బోథ్ ఏఓ అంజయ్య, పంచాయతీ సిబ్బంది మరియు వార్డ్ సభ్యులు సోహెల్. కె శ్రీనివాస్ గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.



# పీఎం రిలీఫ్ ఫండ్ కు రూ.2 లక్షల డీడీ అందజేసిన కాంతారెడ్డి

## - విశ్రాంత ఉపాధ్యాయుడిని ప్రశంసించిన జిల్లా కలెక్టర్

గద్వాల జూన్ 08 (విజన్ ఆంధ్ర బ్యూరో) : నిస్వార్థంగా సమాజ శ్రేయస్సు కోసం కృషి చేసే విశ్రాంత ఉపాధ్యాయుడు కాంతారెడ్డి లాంటి వ్యక్తులు ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.

వడ్డేపల్లి మండలం కోయిలదిన్నె గ్రామానికి చెందిన రైతు, విశ్రాంత ఉపాధ్యాయుడు గోరంట్ల కాంతారెడ్డి సోమవారం ఐడిఓసి లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కు పీఎం రిలీఫ్ ఫండ్ కు రూ.2 లక్షల విలువైన డీడీ ను అందజేశారు. ఈయన గతంలోనూ సీఎం, పీఎం రిలీఫ్ ఫండ్ తో పాటు పలు ప్రభుత్వ సంస్థలకు తన సహకారాన్ని అందించారు. కాంతారెడ్డి తన ఉపాధ్యాయ పదవి విరమణ అనంతరం కూడా ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా జమ్మిచేడు, ఇర్కిచేడ్, కొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో గణితమును బోధించడం జరిగింది. ప్రస్తుతం వ్యవసాయం చేస్తూనే ఎర్రవల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తెలుగు సబ్జెక్టును బోధిస్తున్నారు. కాంతారెడ్డి లాంటి గొప్ప వ్యక్తిత్వం ఉన్న వ్యక్తులు సమాజానికి ఎంతో అవసరమని, ఎందరికో ఆయన స్ఫూర్తిగా నిలుస్తారని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## పచ్చదనం పెరిగితేనే

# పర్యావరణ పరిరక్షణ

## - గ్రామసభలో అదనపు కలెక్టర్ మధు మోహన్

గద్వాల జూన్ 08 (విజన్ ఆంధ్ర బ్యూరో) పర్యావరణ పరిరక్షణకు పెద్ద ఎత్తున మొక్కలు నాటి సంరక్షించాల్సిన అవసరం ఉందని, పచ్చదనం పెరిగితేనే ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపవచ్చని అదనపు కలెక్టర్ మధు మోహన్ అన్నారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా సోమవారం గద్వాల మండలం కాకులారం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో అదనపు కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. వర్షాకాలంలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు నిర్మించుకుంటే భూగర్భ జలాలను కాపాడుకోగలుగుతామన్నారు. ప్రజలు తమ గృహ సంబంధ తడి, పొడి చెత్తను వేరువేరుగా చేయాలని సూచించారు. ఓటర్ జాబితా సమగ్ర సవరణ ప్రక్రియపై ప్రజలకు అవగాహన అవసరమన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జయరాముడు, ఉప సర్పంచ్ రజాక్, తహసిల్దార్ హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



# బోడుప్పల్‌లో యువకుడిపై బ్లేడ్ దాడి..

## - న్యాయం చేయాలని బాధిత కుటుంబం డిమాండ్



బోడుప్పల్,జూన్ 08(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్‌లో యువకుడిపై జరిగిన బ్లేడ్ దాడి ఘటనలో బాధిత కుటుంబ సభ్యులు మేడిపల్లి పోలీసుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు మీడియా సమావేశం నిర్వహించి తమ ఆవేదనను వెల్లడించారు.

కట్ట మైసమ్మ వైన్స్ సమీపంలో ఇటీవల జరిగిన ఘర్షణలో సాయి కుమార్ అనే యువకుడు తీవ్రంగా గాయపడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఘటన అనంతరం మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ, కేసు దర్యాప్తు ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదని వారు ఆరోపించారు. దాడికి పాల్పడిన వ్యక్తులు, దాడికి ప్రేరేపించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నిందితులను వెంటనే గుర్తించి అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. బాధితుడికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని, అవసరమైతే ఉన్నతాధికారులను కూడా ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. ఈ ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. కాగా, ఘటనకు సంబంధించి పోలీసుల అధికారిక స్పందన ఇంకా వెలువడాల్సి ఉంది.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలి

## - సాదుల పవన్ కుమార్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్

నంగునూర్ మండలం జూన్ 8 విజన్ ఆంధ్ర : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నంగునూర్ మండల కేంద్రంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల సమర్థ అమలు, స్థానిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ గ్రామసభను ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వడ్ల రకాలనే రైతులు సాగు చేయాలని సూచించారు. సాంబా మసూరి, తెలంగాణ సోనా, జై శ్రీరామ్, హెచ్ఎంటీ వంటి సన్న రకాలతో పాటు ఐఆర్–64, ఎంటీఎం–1010 రకాల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు.గంగా కావేరి, ఎంటీయూ–1224 వంటి రకాల సాగు చేస్తే మార్కెటింగ్‌లో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. రైతులు విత్తనాల ఎంపికలో వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకుని, మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.గ్రామాల్లో పారిశుధ్యం, హరితహారం, ఉపాధి హామీ పనుల అమలుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పవన్ కుమార్ పేర్కొన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసమే ప్రభుత్వం 99 రోజుల ప్రగతి ప్రణాళికను అమలు చేస్తోందని, ప్రజల భాగస్వామ్యంతోనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. అలాగే 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను నిర్దేశిత గడువులోగా వంద శాతం విజయవంతం చేయాలని, అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. బడి బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంగునూర్ గ్రామ సర్పంచ్ సానధుల బాల పోశయ్య,పీఏసీఎస్ చైర్మన్ కోలా రమేష్ గౌడ్,గ్రామ కార్యదర్శి నితీష్ కుమార్, ఏఈవో సాయి వర్మ, ఆర్ఐ లింగం, జీపీఓ దేవరాజ్, జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు, ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఈజీఎస్ సిబ్బంది, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# డయేరియా ,పోలియో, నులిపురుగుల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా సమన్వయ కమిటీ సమావేశం

నిజామాబాద్,జూన్ 08 (విజన్ ఆంధ్ర) : వైద్య ఆరోగ్యశాఖ కు సంబంధించి, గౌరవనీయ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు గౌరవ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు శ్రీ భుజంగరావు గారి అధ్యక్షతన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశాలను వహించడం జరిగినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ని డాక్టర్ బి రాజశ్రీ గారు తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ గారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు లోపు పిల్లల్లో

1) డయేరియా, నీళ్ల విరోచనాలు నిర్మూలన కార్యక్రమం.

2) పల్స్ పోలియో కార్యక్రమం.

3) జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

ఈ మూడు కార్యక్రమాలపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశాలను నిర్వహించినట్లు తెలియజేశారు.

1) డయేరియా నిర్మూలన కార్యక్రమం

డయేరియా నిర్మూలన కార్యక్రమం జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశానికి అదనపు కలెక్టర్ త్రిభుజంగారావు గారు అధ్యక్షత వహించి ఈ విధంగా మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని జూన్ 16వ తేదీ నుండి జూలై 31వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలు ఎవరు కూడా డయేరియా లక్షణాలతో మరణించకుండా జాగ్రత్తలు పడాలని. అదేవిధంగా ప్రతి ఇంట్లో5 సంవత్సరాల లోపు పిల్లల సంఖ్యకు అనుగుణంగా ప్రతి ఒక్కరికి రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు 14 జింక్ మాత్రలు వారి ఇంట్లో ఉంచాలన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలు డయేరియా కు గురికాకుండా వారి తల్లులకు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ మరియు జింక్ కార్నర్ లను ఏర్పాటు చేయాలని,

మొదటి దశ లో జూన్ ఒకటో తేదీ నుండి జూన్ 15వ తేదీ వరకు కార్యక్రమ నిర్వహణకు కావలసిన ఏర్పాట్లను సిద్ధం చేసుకోవడం జరుగుతుందన్నారు.

రెండవ దశలో జూన్ 16వ తేదీ నుండి జూలై 31 వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ఈ దశలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలని, పట్టణ మొరికి వాడలో ,గిరిజన ప్రాంతాలు, మారుమూల అటవీ ప్రాంతాల్లో నివసించే వారిలో డయేరియా మరణాలు జరగకుండా మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. దీనికోసం గ్రామ మరియు పట్టణ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని, పారిశుద్ధ్యము, వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల శుభ్రత మరియు స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. డయేరియా కేసులను ప్లాన్ ఏ ,ప్లాన్ బి ,ప్లాన్ సి గా విభజించి చికిత్సను అందించాలన్నారు.

గ్రామస్థాయిలో ఏఎన్ఎం ,ఆశ, అంగన్వాడి టీచర్ , పంచాయతీ సెక్రెటరీ సమన్వయంతో డయేరియా వ్యాధి సోకకుండా, మెప్మా మహిళా సమాఖ్య ,సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ , సభ్యులను సమన్వయ పరుచుకుంటూ ఏరియాను నిర్మూలించాలన్నారు.

డి ఎం హెచ్ ఓ డాక్టర్ బి రాజశ్రీ మాట్లాడుతూ ప్రతి తల్లి చేతుల శుభ్రత పాటిస్తూ, బ్రెస్ట్ శుభ్రతను పాటించాలని, ఐదు సంవత్సరాల లోపు పిల్లల కోసం డయేరియా రాకముందే ముందు జాగ్రత్తగా రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లను 14 జింక్ మాత్రలను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్య క్రమంపై డి ఐ ఓ డాక్టర్ అశోక్ గారు అవగాహనను కల్పించడం జరిగింది.

## 8, 9వ వార్డుల వార్డు సభ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్

అయిజ జూన్ 08 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ 8వ వార్డు,భారత్ నగర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు 8, 9వ వార్డుల వార్డు సభ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్, వైస్ చైర్మన్ మాల నర్సింహులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ

అర్హులైన వారందరూ పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని, వార్డుల్లో మౌలిక సదుపాయాల సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించడమే తమ బాధ్యత అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శివ, కో-ఆప్షన్ మెంబర్ నాగన్న గౌడ్, మున్సిపాలిటీ సిబ్బంది, మహిళా సంఘాలు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం భూములు కేటాయించాలి

దుద్యాల్, జూన్ 8(విజన్ ఆంధ్ర ):లగచర్ల గ్రామ పరిధిలో ప్రభుత్వ భవనాలు నిర్మించుటకు భూమి అవసరం ఉన్నది అట్టి నిర్మాణాలకు కావాల్సిన లగచర్ల పరిధిలో ప్రభుత్వ భూములు ఎక్కడ ఉన్నవి తెలియజేసి వాటిని సర్వే చేసి ఆ భూములను గ్రామపంచాయతీకి చూపించవలసిందిగా దుద్యాల డిప్యూటీతహసీల్దార్ శివకుమార్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేష్ వార్డు సభ్యులు శ్రీనివాస్ విష్ణువర్ధన్ రెడ్డి మదరప్ప మణికంఠ ఆంజనేయులు పాల్గొనడం జరిగింది

## న్యూ వన్ అపోలో ఆసుపత్రి 3వ వార్షికోత్సవం



### - వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం

మంగపేట విజన్ ఆంధ్ర జూన్ 08 : ములుగు జిల్లా ఏటూరునాగారం సబ్ డివిజన్ పరిధిలోని ఏజెన్సీ మండలాలలోని ఎంతోమంది నీరు పేదలకు అతి తక్కువ ఖర్చులు మెరుగైన వైద్యం అందిస్తున్న ఏకైక హాస్పిటల్ న్యూ వన్ అపోలో హాస్పిటల్ 3 వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగపేట మండల కేంద్రంలోని కస్తూరి బాయి మహిళ మండలి అనాథ వృధాశ్రమంలోని వృద్ధులకు ఆసుపత్రి మేనేజ్మెంట్ ఒక్క రోజు అన్నదానం కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంకు డాక్టర్ దత్త శరన్ హాజరై అన్నదానంలో పాలు పంచుకొని వేడుకను పంచుకున్నారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజ్మెంట్ కే అనిల్ పి రాజు కుమార్ పెద్దన్న లొంక వెంకటేష్ ఎండి మెహరాజ్ పాల్గొన్నారు.

## శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణానికి రూ.2.51 లక్షల విరాళం అందజేసిన ప్రతాప్

### -గణేష్ నగర్ అభివృద్ధికి నిరంతర సహకారం ఉంటుందని హామీ

కుత్బుల్లాపూర్, జూన్ 8 (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గణేష్ నగర్‌లో గల శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణ పనులకు రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ రూ.2,51,000 (రెండు లక్షల యాభై ఒక వేల రూపాయలు) విరాళంగా ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ప్రతాప్ మాట్లాడుతూ, గణేష్ నగర్ అభివృద్ధి పట్ల తనకు ప్రత్యేక ఆసక్తి ఉందని తెలిపారు. గతంలో కూడా ఈ ప్రాంతంలోని ఆలయ నిర్మాణ పనులకు, అలాగే స్థానిక అభివృద్ధి కార్యక్రమాలకు తాను సహకరించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గణేష్ నగర్ వాసుల అభివృద్ధి కోసం తన వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ కొనసాగుతాయని ప్రతాప్ హామీ ఇచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు ఈ విరాళాన్ని స్వీకరించి ప్రతాప్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ



నల్ల పోచమ్మ తల్లి ఆలయ కమిటీ అధ్యక్షులు బాలకృష్ణ, ఉపాధ్యక్షులు మట్ట శరత్ కుమార్ గౌడ్, కాశ నరసింహ రెడ్డి, కోశాధికారి పి. శేఖర్ గుప్తా, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ప్రసాద్ గౌడ్, బి. శ్రీనివాస్, వెంకటయ్య, డి. యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాల వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### - సనాదుల బాలపోచయ్య, నంగునూరు సర్పంచి

నంగునూరు మండలం జూన్ 8 విజన్ ఆంధ్ర వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు నంగునూరు సర్పంచి సనాదుల బాలపోచయ్య తెలిపారు.

ప్రజాపాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా నంగునూరు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం ప్రత్యేక గ్రామసభను సర్పంచి సనాదుల బాల పోచయ్య అధ్యక్షతన నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ప్రజారోగ్యం, వ్యవసాయ యభివృద్ధి, విద్యా ప్రోత్సాహం తదితర అంశాలపై సభలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచి సనాదుల బాల పోచయ్య వర్షాకాలంలో గ్రామ ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగు పరిచేందుకు డ్రై డే--ఫ్రై డే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. తాగునీటి వనరుల సంరక్షణ, క్లోరినేషన్, మురికి కాలువల శుభ్రత, శానిటేషన్ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ(ఎస్ఐఆర్)పై ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. రైతులు పంట మార్పిడి విధానాలను పాటించి దిగుబడులు పెంచుకోవాలని చెప్పారు. పంటల వ్యర్థ పదార్థాలను పొలాల్లో కాల్చకుండా పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని సూచించారు. బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు సహకరించాలని కోరారు. నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తిరామస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పయ్యావుల లింగం, వ్యవసాయ విస్తరణ అధికారి సాయి వర్మ, ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నితిశ్ కుమార్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, గ్రామస్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించిన జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి

మంగపేట విజన్ ఆంధ్ర జూన్ 08 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ధనసరి అనసూయ సీతక్క కృషితో రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా స్త్రీ శిశు సంక్షేమానికి అధిక నిధులు కేటాయించి పెద్దపీట వేసినట్లు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు సోమవారం ఆయన మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన అంగన్వాడి కేంద్రాన్ని ప్రత్యేక పాలన అధికారిణి టి విజయలక్ష్మితో కలిసి ఆయన లాంఛనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాలకు శాశ్వత ప్రాతిపదికన నూతన అంగన్వాడి భవనాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు అకినేపల్లి మల్లారం గ్రామం నుండి మరో నూతన అంగన్వాడి కేంద్రం భవనం మంజూరు కు ఇప్పటికే ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు ఆయన తెలిపారు మహిళా భద్రత శిశు సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు ములుగు జిల్లాలో మునుపెన్నడూ లేనివిధంగా మంత్రి సీతక్క సహకారంతో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయన్నారు అంగన్వాడి కేంద్రానికి వచ్చే బాల బాలికలకు ప్రభుత్వం నుంచి అందించే బాలామృతం వంటి పౌష్టికాహారాన్ని సమర్థవంతంగా అందించాలని



స్థానిక అంగన్వాడీ టీచర్లకి ఆయన తెలిపారు స్థానిక అంగనవాడి కేంద్రాల్లో పిల్లల చేరిక సంఖ్యను మరింత పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ అకినేపల్లి మల్లారం ప్రత్యేక పరిపాలనాధికారి టీ విజయలక్ష్మి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎట్టి రాంబాబు అంగన్వాడీ టీచర్లు జక్క వజ్రం మేరీ పద్మ అప్పిన బోయిన సరళ లక్కీ సుమలత స్థానిక కాంగ్రెస్ నాయకులు ధూళిపాల బాలకృష్ణ కటుకూరి శేషయ్య నాసిరెడ్డి వెంకటరెడ్డి చెట్టుపల్లి రాజు పెస కమిటీ గ్రామ కో ఆర్డినేటర్ డబ్బుల ముత్యాలరావు జిల్లా మాల మహానాడు అధ్యక్షులు రాజమల్ల సుకుమార్ ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ మస్తాన్ కారోబార్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు కటుకూరి శ్రీదేవి ఆశా వర్కర్ పరిషక కృష్ణవేణి స్థానిక గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కిషన్ రెడ్డిపై విమర్శలు తగవు: బీజేపీ జిల్లా కార్యదర్శి గౌండ్ల కృష్ణ గౌడ్



చేవెళ్ల, జూన్ 08 (విజన్ ఆంధ్ర): కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గౌండ్ల కృష్ణ గౌడ్ అన్నారు. సోమవారం ఆయన చేవెళ్లలో 'విజన్ ఆంధ్ర'తో మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచి ఒకే సిద్ధాంతం, ఒకే పార్టీ కోసం పనిచేస్తూ మచ్చలేని ప్రజానాయకుడిగా గుర్తింపు పొందిన కిషన్ రెడ్డిపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం ముఖ్యమంత్రి హోదాకు తగదన్నారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారనడం వాస్తవాలకు విరుద్ధమని, కేంద్రం రాష్ట్రానికి అందించిన నిధులు, ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, రైల్వేలు, విద్యాసంస్థల వివరాలను ప్రజల ముందుంచిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ అవినీతిపై విమర్శలు చేసిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ రాజీలు చేసుకుంటోందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని, ఐదు గ్యారంటీలు, రైతులు, నిరుద్యోగ యువత, మహిళలకు ప్రకటించిన పథకాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే బీజేపీ నాయకులను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు అన్ని పరిణామాలను గమనిస్తున్నారని, ప్రజా తీర్పే దీనికి సమాధానం చెబుతుందని గౌండ్ల కృష్ణ గౌడ్ అన్నారు.

# పాస్‌పోర్ట్ పేరుతో మోసం...

## అదుపులో నలుగురు బ్రోకర్లు

## మోసాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి సీపీ సుమతి

విజన్ ఆంధ్ర(09)మల్కాజ్గిరి : పాస్‌పోర్ట్ దరఖాస్తులను త్వరగా పూర్తి చేయిస్తామని నమ్మబలికి. ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న నలుగురు బ్రోకర్లను ఎస్ఓటీ మల్కాజ్‌గిరి టీమ్ 1 పోలీసులు అదుపులోకి తీసుకున్నారు, సికింద్రాబాద్‌కు చెందిన ఓ మహిళ తన మనవడి పాస్‌పోర్ట్ దరఖాస్తు పెండింగ్‌లో ఉండటంతో ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయాన్ని ఆశ్రయించగా, నిందితులు ఒకే రోజులో పాస్‌పోర్ట్ మంజూరు చేయిస్తామని చెప్పి నగదు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు, అనంతరం మరింత డబ్బు డిమాండ్ చేసి, ఇవ్వకపోతే పాస్‌పోర్ట్ ప్రక్రియను అడ్డుకుంటామని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు శివరాత్రి సిద్దులు, తుమ్మల వెంకటేష్, వారికుప్పల అశ్విన్ కుమార్, పల్లెపు దీపక్‌లను అదుపులోకి తీసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు, పాస్‌పోర్ట్ సేవల కోసం అనధికార బ్రోకర్లు, ఏజెంట్లను ఆశ్రయించవద్దని, ఇలాంటి మోసాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీపీ సుమతి ప్రజలకు సూచించారు

## రుద్రారంలో ప్రజా పాలన 99 రోజుల ప్రణాళిక

### - జిల్లా కలెక్టర్‌కు ఘన స్వాగతం

మల్హర్, జూన్ 08 విజన్ ఆంధ్ర : మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో ప్రజా పాలన 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన కలెక్టర్‌కు రుద్రారం సర్పంచ్ చంద్రగిరి సంపత్, మలహర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బడితల రాజయ్య పూల గుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించి ఘన స్వాగతం పలికారు. ఈ అధికారిక పర్యటనలో గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చర్చలు జరిగాయి. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బడితల కుమారస్వామి, చంద్రగిరి అశోక్, టేకం రవళి, బుచ్చయ్య, మోత్కు సంధ్యారాణి, మహేష్, కొమ్మెర విజయలక్ష్మి, స్వామి, గాద గట్టయ్య, భాస్కర్, అశోక్, గాద రమేష్, జాడి అనసూయ, సమ్మయ్య, జాడి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ సభ్యులు, మహిళా ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎస్ఆర్ నాయక్ నగర్‌లో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

### పుష్ప క్లాసిక్ అపార్ట్‌మెంట్ వద్ద మురుగు నీటి నిల్వ తొలగింపు

### స్థానికుల ఫిర్యాదుపై తక్షణ స్పందించిన అధికారులు

కుత్బుల్లాపూర్, జూన్ 8: సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని ఎస్ఆర్ నాయక్ నగర్ ప్రాంతంలో పుష్ప క్లాసిక్ అపార్ట్‌మెంట్ (5-14) సమీపంలో గత ఐదు రోజులుగా కొనసాగుతున్న మురుగు నీటి నిల్వ సమస్యకు అధికారులు పరిష్కారం చూపారు. రహదారిపై మురుగు నీరు నిల్వ కావడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దుర్వాసనతో పాటు ఆరోగ్య సమస్యల భయంతో కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను స్థానికులు గోపి, మాజీ అధ్యక్షులు ఆలూరు వెంకట శేషాచారి, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ దృష్టికి తీసుకెళ్లారు. వారు వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను ప్రాధాన్యంగా పరిష్కరించాలని కోరారు. దీంతో అధికారులు డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి, మురుగు నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న సమస్యలను తొలగించారు. అనంతరం నీటి ప్రవాహం సజావుగా కొనసాగేలా చర్యలు చేపట్టారు. సమస్య పరిష్కారమవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. త్వరితగతిన స్పందించి సమస్యను పరిష్కరించిన అధికారులకు, చొరవ చూపిన స్థానిక నాయకులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ నాయక్ నగర్ కాలనీ వైస్ ప్రెసిడెంట్ హరిబాబు యాదవ్, చింతయ్య యాదవ్, కుమార్, పుష్ప క్లాసిక్ అపార్ట్‌మెంట్ నివాసితులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి గ్రామ సభలే వేదిక

### - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### - మల్హర్ మండలం రుద్రారంలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' గ్రామ సభ



మల్హర్, జూన్ 8 విజన్ ఆంధ్ర : గ్రామాల్లో ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించేందుకు గ్రామ సభలు సమర్థవంతమైన వేదికగా నిలుస్తాయని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం మల్హర్ మండలం రుద్రారం గ్రామంలో సర్పంచ్ చంద్రగిరి సంపత్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామ సభలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు, ప్రజలకు అందుబాటులో ఉన్న సేవలపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామ సభల ద్వారా గ్రామస్థుల సమస్యలను నేరుగా తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించే అవకాశం కలుగుతుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నమోదు ప్రక్రియ, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు పంటల సేద్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పారిశుధ్యం, కాలుష్య నియంత్రణ, సురక్షిత తాగునీటి నిర్వహణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రుద్రారం గ్రామ సభలో రైతులు పట్టాదారు పాసుపుస్తకాలకు సంబంధించిన సమస్యలు, రహదారులు, డ్రైనేజీ తదితర అంశాలపై వినతిపత్రాలు సమర్పించారని చెప్పారు. అందిన వినతులను సంబంధిత అధికారుల ద్వారా వెంటనే పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మండల ప్రత్యేక అధికారి మరియు వ్యవసాయ అధికారి బాబూరావు, ఆర్డీఓ రవీందర్, తహసీల్దార్ రవికుమార్, ఎంపిడిఓ క్రాంతి కుమార్, సీడీపీఓ రాధిక, సర్పంచ్ చంద్రగిరి సంపత్, ఉప సర్పంచ్ బడితల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

### - జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ కమిషన్‌కు వినతిపత్రం అందజేసిన కాశీ సతీష్ కుమార్



బెల్లంపల్లి జూన్ 8 విజన్ ఆంధ్ర : దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలకు షెడ్యూల్డ్ కుల హోదా కల్పించే అంశాన్ని పరిశీలిస్తున్న కమిషన్ చైర్మన్ జస్టిస్ కే, జి. బాలకృష్ణన్ ను బహుజన రక్షణ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, దళిత క్రైస్తవ నాయకుడు కాశీ సతీష్ కుమార్ మాదిగ సోమవారం న్యూఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా దళిత క్రైస్తవులకు షెడ్యూల్డ్ కుల హోదా, రిజర్వేషన్ ప్రయోజనాలు కల్పించాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు.

భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వం, సామాజిక న్యాయం, మత స్వేచ్ఛ సూత్రాల ప్రకారం దళిత క్రైస్తవులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. 1950 రాజ్యాంగ (షెడ్యూల్డ్ కులాలు) ఆర్డర్ ద్వారా ఎస్సీ హోదాను కేవలం హిందూ మతస్థులకు మాత్రమే పరిమితం చేయడం వల్ల క్రైస్తవ మతంలోకి మారిన దళితులు తమ రాజ్యాంగబద్ధ హక్కులను కోల్పోయారని వివరించారు.

1956లో సిక్కులు, 1990లో బౌద్ధులు ఎస్సీ జాబితాలో చేర్చబడినప్పటికీ దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలు ఇప్పటికీ వెలివేయబడి ఉన్నారని తెలిపారు. మత మార్పిడి జరిగినప్పటికీ కుల వివక్ష, సామాజిక వెనుకబాటుతనం కొనసాగుతూనే ఉందని, విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్య రంగాల్లో వారు ఇంకా వెనుకబడి ఉన్నారని పేర్కొన్నారు.

1950 ఆర్డర్‌లోని మతపరమైన పరిమితులను తొలగించి దళిత క్రైస్తవులకు షెడ్యూల్డ్ కుల హోదాను పునరుద్ధరించాలని, అవసరమైతే ప్రత్యేక ఉపవర్గం (ఎస్సీ-ఈ) ఏర్పాటు చేసి తగిన రిజర్వేషన్లు కల్పించాలని కమిషన్‌ను కోరారు. మత స్వేచ్ఛను వినియోగించినందుకు ఎవరూ సామాజిక న్యాయ హక్కులను కోల్పోకూడదని ఆయన స్పష్టం చేశారు.

దళిత క్రైస్తవుల సమస్యలను సమగ్రంగా పరిశీలించి వారికి న్యాయం జరిగేలా తగిన సిఫార్సులు చేయాలని కమిషన్‌ను కాశీ సతీష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రజ్యోతి శైలి హెడ్డింగ్:

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఇవ్వాలి

బాలకృష్ణన్ కమిషన్‌కు కాశీ సతీష్ కుమార్ వినతి

న్యూఢిల్లీ, జూన్ 8: దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలకు షెడ్యూల్డ్ కుల హోదా కల్పించాలని బహుజన రక్షణ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాశీ సతీష్ కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ కమిషన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దళిత క్రైస్తవులు ఇప్పటికీ కుల వివక్ష, విద్యా, ఆర్థిక వెనుకబాటుతనాన్ని ఎదుర్కొంటున్నారని, కేవలం మత మార్పిడి కారణంగా ఎస్సీ రిజర్వేషన్ ప్రయోజనాలకు దూరమవుతున్నారని తెలిపారు. 1950 రాజ్యాంగ (షెడ్యూల్డ్ కులాలు) ఆర్డర్‌లోని మతపరమైన పరిమితులను తొలగించి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా పునరుద్ధరించాలని, ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని కమిషన్‌ను కోరారు.

# ఎన్ఎల్ఎస్ఏటీలో జాతీయ స్థాయిలో 24వ ర్యాంక్ సాధించిన ధనసిరి కావ్య

మర్పల్లి, జూన్ 8 (విజన్ ఆంధ్ర): మర్పల్లి మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన ధనసిరి కావ్య ప్రతిష్ఠాత్మక ఎన్ఎల్ఎస్ఏటీ-2026 (నేషనల్ లా స్కూల్ అడ్మిషన్ టెస్ట్) ప్రవేశ పరీక్షలో జాతీయ స్థాయిలో 24వ ర్యాంక్ సాధించి మండలానికి గర్వకారణంగా నిలిచారు. బెంగళూరులోని ప్రముఖ న్యాయ విద్యాసంస్థ అయిన నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షలో మొదటి ప్రయత్నంలోనే అత్యుత్తమ ర్యాంక్ సాధించడం విశేషం. దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు పోటీ పడే ఈ కఠినమైన పరీక్షలో కావ్య అసాధారణ ప్రతిభ కనబరిచి విజయం సాధించారు. చిన్ననాటి నుంచే చదువులో ప్రతిభ కనబరిచిన ఆమె, న్యాయశాస్త్రంపై ఉన్న ఆసక్తితో క్రమశిక్షణ, పట్టుదలతో సిద్ధమై ఈ ఘనతను అందుకున్నారు. ఈ సందర్భంగా ధనసిరి కావ్య మాట్లాడుతూ, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం, సరైన ప్రణాళికతో చేసిన కృషి వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. భవిష్యత్తులో ప్రతిభావంతమైన న్యాయవాదిగా ఎదిగి, సమాజంలోని నిరుపేదలు, మహిళలు, చిన్నారుల హక్కుల పరిరక్షణ కోసం సేవలందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంక్ సాధించిన కావ్యను ఆమె తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, సామాజిక కార్యకర్తలు, విద్యావేత్తలు మరియు పలువురు ప్రముఖులు అభినందించారు. దేశంలోనే అగ్రగామి న్యాయ విద్యాసంస్థగా పేరొందిన నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ, బెంగళూరులో సీటు లభించడం పట్ల తుమ్మలపల్లి గ్రామంతో పాటు మర్పల్లి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "పట్టుదల, క్రమశిక్షణ, లక్ష్యసాధనతో ముందుకు సాగితే ఏ విజయాన్నైనా అందుకోవచ్చని ధనసిరి కావ్య నిరూపించింది" అని పలువురు అభిప్రాయపడ్డారు.